



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 304 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ ఆదివారం 23 జూన్ 2024 పేజీల : 12 వెల : 2/-


# అప్పుల కుప్ప ఆంధ్రా..!



ఏపీ అప్పులు ఎంత అంటే ఎవరికి తోచిన లెక్కలు అయితే వారు చెప్పుకొచ్చారు. నిన్నటిదాకా అధికారంలో ఉన్న వైసీపీ నేతలు అయితే జస్ట్ అయిదారు లక్షల కోట్లు అన్నట్లుగా మాట్లాడారు. కానీ ఏపీ అప్పు పది లక్షల కోట్ల రూపాయల పై దాటి ఉంటుందని ఆనాడు విపక్షాలు చెప్పాయి. అయితే ఇపుడు వారి లెక్క వీరి లెక్కా కాదు అంతకు మించిన కొత్త లెక్క కనిపిస్తోంది. ఏపీలో అప్పులు అక్షరాలా 14 లక్షల కోట్ల రూపాయలు అని అంటున్నారు ఈ మేరకు కొత్త ప్రభుత్వానికి రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి నివేదికలు అందాయని అంటున్నారు. ఈ నెల 24న ఏపీ మంత్రిమండలి సమావేశం కాబోతోంది. ఈ సమావేశంలో ఏపీ ఆర్థిక పరిస్థితి మీద సుదీర్ఘంగా చర్చించనున్నారు. దాంతో ఆర్థిక శాఖ పూర్తి వివరాలు ప్రభుత్వం ముందు పెట్టింది అని అంటున్నారు.



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీ అప్పులు ఇన్ని లక్షల కోట్లు ఉంటే వాటికి సంబంధించి వడ్డీ చూస్తే కొండంత అని అంటున్నారు. తెచ్చిన అప్పులకు రోజూ వారీ వడ్డీ ఒక అంచనా ప్రకారం చూస్తే 250 కోట్ల నుంచి మూడు వందల కోట్ల రూపాయలు అని అంటున్నారు. అంటే ప్రతీ రోజూ ఖజానాకు ఆదాయం రాకపోయినా వడ్డీల రూపంలో ఇదంతా చెల్లించాల్సిందే అన్న మాట. అలా నెల తిరిగేసరికి ఏకంగా పది వేల కోట్ల దాకా వడ్డీలకే కట్టాల్సిన పరిస్థితి ఉంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే రుణ పరిమితి దగ్గరకు ఈ ఏడాది ప్రభుత్వం రీచ్ అయిందని అంటున్నారు. అంటే అప్పు చూస్తే ప్రతీ ఏటా ఏపీకి మొదటి తొమ్మిది నెలలలో తీసుకోవడానికి 45 వేల కోట్ల రూపాయలుగా నిబంధన ఉంది. ఏప్రిల్ నుంచి ఆర్థిక సంవత్సరం మొదలైతే మొదటి రెండు నెలలు జగన్ ప్రభుత్వం ఉంది. దాంతో పాతిక వేల కోట్ల దాకా గత ప్రభుత్వమే రుణ పరిమితికి లోబడి పాతిక వేల కోట్ల దాకా తీసుకుని వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇక డిసెంబర్ వరకూ ఉన్న ఆరు నెలల కాలంలో చూసుకుంటే కేవలం 22 వేల కోట్ల అప్పులు తెచ్చుకోవడానికే కొత్త ప్రభుత్వానికి అవకాశం ఉంది అని అంటున్నారు. అంటే

మిగతా 2లో..

## నిర్మాణంలో ఉన్న వైసీపీ ఆఫీస్ కూల్చివేత



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వేళ అనూహ్య పరిణామాలు తెరపైకి వస్తున్నాయి. ఇందులో భాగంగా తాజాగా తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయాన్ని అధికారులు కూల్చివేశారు. దీంతో ఈ వ్యవహారం రాజకీయంగా తీవ్ర సంచలనంగా మారింది. ఈ ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. అవును... గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సీతానగరంలోని వైసీపీ కార్యాలయం కోసం నిర్మిస్తున్న భవనాన్ని అధికారులు కూల్చివేశారు. బోటు యార్డుగా వినియోగిస్తున్న స్థలాన్ని తక్కువ లీజుతో వైసీపీ కార్యాలయం కోసం అప్పటి జగన్ సర్కార్ అప్పగించిందని ఆరోపిస్తూ.. ఈ కూల్చివేత కార్యక్రమాలు చేపట్టారని చెబుతున్నారు. అయితే తాజాగా ఈ నిర్మాణంపై వైసీపీకి సీఆర్డీయే నోటీసులు జారీ చేసిందని అంటున్నారు. అయితే ఈ భవనాల కూల్చివేత వ్యవహారంపై

మిగతా 2లో..

## అయ్యన్నపై పవన్ ప్రశంసలు

### సభలో నవ్వులే నవ్వులు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం తొలిసారి జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రెండో రోజు స్పీకర్ ఎన్నిక జరిగిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో. ఈ రోజు సభలో నూతన సభాపతిని అభినందించడం.. అనంతరం ఆయన స్పందించడం జరిగింది! ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. అవును... ఏపీ శాసనసభ నూతన స్పీకర్ గా టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనపై ప్రశంసల జలులు కురిశాయి. అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీలో తన తొలి ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా అయ్యన్న

మిగతా 2లో..

## బాబు స్కీమ్స్‌కి ముహూర్తం రెడీ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ సీఎం చంద్రబాబు తాను ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను మననం చేసుకుంటున్నారు. వాటిని అమలు చేసేందుకు సరైన సమయం కూడా ఆయన చూసుకుంటున్నారు. ఈ నెల 24న జరిగే మంత్రివర్గ సమావేశంలో బాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వాటి అమలు ఎప్పటి నుంచి చేయాలి అన్న దాని మీద లోతుగా చర్చిస్తారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే ఏపీలోని మహిళలు అందరికీ ఆర్టీసీలో ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పిస్తామని సూపర్ సిక్స్ లో హామీ ఇచ్చారు. ఇది చాలా ఆకర్షణీయమైన పథకంగా ఉంది. మధ్యతరగతి వర్గాలు దీని కోసమే కూటమికి ఓట్లు గుద్దేశారు. తెల్లారి లేస్తే ఉద్యోగాల కోసం బస్సు పాసుల పేరిట వేలల్లో చెల్లిస్తూ ఆపసోపాలు పడే వారికి ఇది ఎంతో ఊరటను ఇచ్చే పథకం. ఈ పథకం అమలు చేయాలే కానీ ప్రతీ మధ్యతరగతి మహిళ పర్సు లో రెండు వేల రూపాయల దాకా అలా ఆదా అవుతూ కొత్త సొమ్ము జమ అయినట్లుగానే ఉంటుంది. దాంతో ఈ స్కీమ్ కోసం వారంతా చూస్తున్నారు. అయితే ఈ స్కీమ్ అమలుకు ముహూర్తాన్ని కూటమి ప్రభుత్వం సెట్ చేసింది అని అంటున్నారు. జూలై

మిగతా 2లో..

## ఒకే బడిలో చదివిన చిన్ననాటి స్నేహితులు

## ఇప్పుడు రెండు రాష్ట్రాలకు డీజీపీలు.. ఇద్దరూ మనోళ్లే..



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** చిన్ననాటి స్నేహితులు.. ఒకే బడిలో చదువుకున్నారు. పదవ తరగతి కూడా కలిసి మెలిసే పూర్తి చేశారు. ఉన్నత విద్యను ఒకే చోట అభ్యసించారు. ఇద్దరి లక్ష్యం ఒకటే.. అనుకున్న విధంగానే సివిల్ సర్వీస్ కు ఎంపికయ్యారు. అత్యుత్తమ సర్వీస్ అందించిన వారిద్దరూ ఒకే సమయంలో రాష్ట్ర పోలీస్ బాస్ సీట్లో కూర్చున్నారు. వాళ్లిద్దరూ ఎవరో కాదు.. ఐపీఎస్ అధికారులు ద్వారకా తిరుమలరావు, శ్రీనివాస్.. చిన్ననాటి స్నేహితులు.. ఒకే బడిలో చదువుకున్నారు. పదవ తరగతి కూడా కలిసి మెలిసే పూర్తి చేశారు. ఉన్నత విద్యను ఒకే

మిగతా 2లో..

## 'రెడ్‌బుక్' రాజకీయం లేనట్టేనా?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రెడ్ బుక్-ఏపీలో ఈ మాట అందరి నోటా పలికిందే. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఆ పార్టీ యువ నాయకుడు, ప్రస్తుత మంత్రి నారా లోకేష్.. తొలిసారి రెడ్ బుక్ అనే మాట వినియోగించారు. ముఖ్యంగా యువగళం పాదయాత్ర చేసిన సమయంలో రెడ్ బుక్ అనే ప్రస్తావన తీసుకువచ్చారు. అప్పటి వైసీపీ ప్రభుత్వ అధినేత, సీఎం జగన్ ఆదేశాలతో రెచ్చిపోయి.. తమను అణిచేస్తున్న అధికారుల పేర్లను దీనిలో రాసుకుంటున్నట్టు లోకేష్ చెప్పారు. అంతేకాదు.. తాము అధికారంలోకి వచ్చిన 10 రోజుల్లోనే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇది అప్పట్లో టీడీపీ నేతల మధ్య జోరుగా ప్రచారంలోకి వచ్చింది. తమపై కేసులు నమోదు చేసిన అధి కారులను నారా లోకేష్ వదిలి పెట్టరని కూడా.. పార్టీ నాయకులు, కార్యకర్తలు భావించారు. దీంతో కేసు లకు వెరవకుండానే వారంతా పార్టీ కోసం పనిచేశారు. కొన్ని కొన్ని సందర్భాల్లో

మిగతా 2లో..

## బీజేపీ ఎంపీ వివాదస్పద వ్యాఖ్యలు



**నరసాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమిగా అవతరించి.. చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకుని.. ఎన్నికల్లో పోటీ చేశాయి. దీంతో ఎవరూ ఊహించని విధంగా బీజేపీకి 1 శాతం ఓటు బ్యాంకు లేకపోయినా.. 8 మంది ఎమ్మెల్యేలు దక్కారు. అదేసమయంలో ఆరు స్థానాల్లో పోటీ చేసి 3 ఎంపీ స్థానాల్లో విజయం దక్కించుకుంది. ఇదేమీ చిన్న విషయం కాదు. కూటమి కట్టకపోతే.. టీడీపీ, జనసేనల దన్ను లేకపోతే.. బీజేపీకి ఈ భారీ విజయం దక్కి ఉండేది కాదు. 2014లో కూటమి కట్టి.. ఇద్దరు ఎంపీలను, గెలుచుకున్న పార్టీ.. నలుగురు ఎమ్మెల్యేలను కూడా దక్కించుకుంది. ఇక, 2019లో కూటమితో విభేదించి.. అభాసుపాలైంది. ఒక్కరంటే ఒక్కరు కూడా విజయం దక్కించుకోలేక పోయారు. ఇక, ఇప్పుడు కూటమి కట్టి భారీవిజయం దక్కించుకున్నారు. ఈ హిస్టరీని మరిచిపోయారో.. లేక నోటి దూల అనుకున్నారో.. ఏమో .. నరసాపురం

మిగతా 2లో..

## రాజధానికి రూ.25 లక్షల విరాళం ఇచ్చిన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి



**పొలం అమ్మి రాజధానికి విరాళం ఇచ్చిన వైష్ణవి స్ఫూర్తిని అభినందించిన సీఎం చంద్రబాబు**

**రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్ గా వైష్ణవిని నియమించిన సిఎం చంద్రబాబు**

**పోలవరం కోసం మరో రూ.1 లక్ష విరాళం ఇచ్చిన వైష్ణవిని ప్రశంసించిన ముఖ్యమంత్రి**

**తండ్రితో కలిసి రెండు చెక్కులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేత**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి, రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వైష్ణవి అనే వైద్య విద్యార్థిని విరాళం అందించారు. ఏలూరు జిల్లా, ముదినేపల్లికి చెందిన అంబుల వైష్ణవి శనివారం ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడుని శనివారం కలిసి విరాళం అందించారు. అమరావతి నిర్మాణానికి రూ.25 లక్షలు, పోలవరం ప్రాజెక్టుకు రూ.1 లక్ష చొప్పున విరాళం ఇస్తూ సీఎం చంద్రబాబుకు చెక్కు అందించారు. తమకున్న మూడు ఎకరాల భూమిలో ఎకరా అమ్మగా వచ్చిన రూ.25 లక్షలను రాజధానికి, తన బంగారు గాజులు అమ్మగా వచ్చిన రూ.1 లక్షను పోలవరానికి విరాళంగా అందించినట్లు వైష్ణవి తెలిపారు. రాజధానిని నిర్మిద్దాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం అనే ఆలోచనతో పనిచేస్తున్న ప్రభుత్వానికి తనవంతుగా ఈ విరాళం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం వైష్ణవి పొలం అమ్మి మరీ విరాళం ఇవ్వడం గొప్ప విషయం అని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం విద్యార్థిగానే ఉన్న

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## అప్పుల కుప్ప ఆంధ్రా..!

అప్పులతోనే పాలన సాగిస్తున్న ఏపీ ప్రభుత్వానికి ఈ 22 వేల కోట్ల అప్పులు సెప్టెంబర్ నెల దాకా సరిపోతాయని అనుకున్నా ఆ మీదట నాలుగు నెలలూ ఆర్థికంగా గడ్డు కాలమే అని అంటున్నారు. ఏపీలో సంపద సృష్టించాలనుకున్నా వాటి ఫలితాలు వచ్చేసరికి కచ్చితంగా రెండేళ్ల పై దాటుతుందని అంటున్నారు. అప్పటిదాకా అప్పులతోనే కాలక్షేపం చేయాలా అంటే పరిస్థితి చూస్తే అలాగే కనిపిస్తోంది. అయితే టీడీపీ కూటమికి ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో ఉండడం కొంతలో కొంత ఊరట అని అంటున్నారు. ఆ విధంగా వివిధ మార్గాల ద్వారా ఏమైనా గ్రాంట్స్ తెచ్చుకుంటే వెసులుబాటుగా ఉంటుందని అంటున్నారు. ఏది ఏమైనా కూటమి ప్రభుత్వానికి ముందు అన్నీ పెను సవాళ్ళే అని అంటున్నారు. అదే టైం లో సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన హామీలు అమలు చేయడం మరింత కష్టం అవుతుందని అంటున్నారు ఈ క్రమంలో ప్రభుత్వం ఎలా ముందుకు సాగుతుందన్నది చూడాల్సి ఉంది. అయితే వివిధ ప్రభుత్వ శాఖల మీద అవినీతి మీద శ్వేత పత్రాలను రిలీజ్ చేసి ప్రజలకు ఏపీ ఆర్థిక పరిస్థితి మీద అవగాహన కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అయితే ఏపీని కాపాడుకోవడానికి అందరూ సహకరించాలని ప్రమాణం చేసిన మొదటి రోజు నుంచి కోరుతూనే ఉన్నారు. ఏది ఏమైనా ఏపీ ఖజానాకు సంబంధించిన భయంకరమైన నిజాలు మంత్రి వర్గ సమావేశం తరువాత బయటకు వస్తాయని అంటున్నారు.

## వైసీపీ ఆఫీస్ కూల్చివేత

శుక్రవారమే వైసీపీ హైకోర్టును ఆశ్రయించింది. అయితే చట్ట నిబంధనలను ఉల్లంఘించి కార్యాలయ నిర్మాణాలను కూల్చివేయొద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినట్లు వైసీపీ చెబుతోంది. ఇదే విషయాన్ని సీఆర్డీయే కమిషనర్ దృష్టికి వైసీపీ న్యాయవాది తీసుకెళ్లారని అంటున్నారు. అయితే... ఆ ఆదేశాలను పరిగణలోకి తీసుకోకుండా సీఆర్డీయే కూల్చివేత కార్యక్రమాన్ని ముగించిందని అంటున్నారు. దీంతో... హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఈ కూల్చివేత జరిపారని, కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదని, పైగా ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని, కచ్చితంగా హైకోర్టు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని వైసీపీ చెబుతోంది. ఇందులో భాగంగా... శనివారం ఉదయం ఐదుగంటల ప్రాంతంలో ప్రొక్లెయినర్లు, బుల్డోజర్లతో మున్సిపల్ అధికారులు అక్కడకు చేరుకున్నారు. కేవలం రెండు గంటల్లోనే ఈ కూల్చివేత కార్యక్రమం పూర్తయ్యిందని అంటున్నారు. ఇదే సమయంలో... వైసీపీ నేతలు, కార్యకర్తలు ఎవరూ అటువైపు వెళ్లకుండా పోలీసులు భారీగా మొహరించారు. ఈ ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పందించారు. ఇందులో భాగంగా... ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు.. తన దమనకాండను మరోస్థాయికి తీసుకెళ్లారని ఆన్ లైన్ వేదికగా మండిపడ్డారు. ప్రజాస్వామ్య వాదులంతా చంద్రబాబు దుశ్చర్యల్ని ఖండించాలని కోరారు! ఈ సందర్భంగా... "ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు తన దమనకాండను మరోస్థాయికి తీసుకెళ్లారు. ఒక నియంతలా తాడేపల్లిలో దాదాపు పూర్తికావొచ్చిన వైసీపీ కేంద్ర కార్యాలయాన్ని బుల్డోజర్లతో కూల్చివేయించారు. హైకోర్టు ఆదేశాలనూ బేఖాతరు చేశారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం పూర్తిగా కనుమరుగైపోయాయి" అని జగన్ అన్నారు. ఇదే సమయంలో.. ఎన్నికల తర్వాత చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలతో రక్తాన్ని పారిస్తున్న చంద్రబాబు, ఈ ఘటన ద్వారా ఈ ఐదేళ్లపాటు పాలన ఏవిధంగా ఉండబోతుందనే హింసాత్మక సందేశాన్ని ఇవ్వకనే ఇచ్చారని చెప్పిన జగన్... ఈ బెదిరింపులకు, ఈ కక్షసాధింపు చర్యలకు వైఎస్సార్సీపీ తలొగ్గేది లేదని.. వెన్నుచూపేది అంతకన్నా లేదని స్పష్టం చేశారు. ఈ సమయంలో... ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులుపెట్టినా ప్రజల తరఫున, ప్రజలకోసం, ప్రజల తోడుగా గట్టిపోరాటాలు చేస్తామని జగన్ క్లారిటీ ఇచ్చారు. అదేవిధంగా... దేశంలోని ప్రజాస్వామ్య వాదులంతా చంద్రబాబు చేస్తున్న దుశ్చర్యల్ని ఖండించాలని కోరుతున్నట్లు జగన్ 'ఎక్స్' వేదికగా తెలిపారు. మరోపక్క సూపర్ – 6 హామీల అమలుపై ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ ప్రయత్నాలని వైసీపీ చెబుతోంది!

## అయ్యన్నపై పవన్ ప్రశంసలు

గొప్పతనం గురించి వివరించారు. ఈ సందర్భంగా... సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అయ్యన్నపాత్రుడు వంటి వ్యక్తి సభాపతిగా ఎన్నిక కావడం తనకెంతో ఆనందంగా ఉందని.. ఏపీ అసెంబ్లీ సమావేశాలు హుందాగా జరగడానికి అయ్యన్న అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని పవన్ ప్రశంసించారు. ఇదే సమయంలో... అయ్యన్నపాత్రుడి మాటల్లో వాడి వేడిని పవన్ ప్రస్తావించారు! ఇందులో భాగంగా... "మీకు కోపం వస్తే రుషికొండను చెక్కినట్లు ప్రత్యర్థులను పదునైన ఉత్తరాంధ్ర యాసతో గుండు కొట్టేస్తారు" అని చెప్పిన పవన్... అయితే తన భాదల్లా ఇకపై మీకు తిట్టే అవకాశం లేకపోవడం అని అన్నారు. దీంతో అయ్యన్నతోపాటు సభికులంతా ఒక్కసారిగా నవ్వారు. ఇకపై మాత్రం సభలో ఎవరు తిడుతున్నా దాన్ని అడ్డుకునే బాధ్యత మీచేతుల్లోనే ఉంది అని పవన్ తెలిపారు. ఈ ఫ్లో కంటిన్యూ చేస్తూ... చిన్నప్పుడు అల్లరి చేసే అబ్బాయిని క్లాస్ లీడర్ ని చేశామని స్కూల్ డేస్ ని గుర్తు చేసుకున్నారు. దీంతో... ఆయనకు ఇకపై గతంలో మాట్లాడిన స్థాయిలో మాట్లాడే ఆ అవకాశం లేదని గతానుభవాన్ని.. ఎవరైనా మాట్లాడితే వారిని ఆపాల్సిన బాధ్యత మీదే అంటూ భవిష్యత్ కర్తవ్యాన్ని ఒకేసారి గుర్తుచేశారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో... ఇంతకాలం మీ వాడి, వేడి పలుకులు.. ఘాటైన వాగ్ధాటి చూసిన రాష్ట్ర ప్రజలు.. ఇకపై మీ హుందాతనం చూస్తారని పవన్ ఆకాంక్షించారు. చర్చల వెనకాల దాక్కొన్న సంస్కారహీన భాషలను, భావాలను రకరకాల మాధ్యమాల్లో విరజిమ్ముతున్నారని.. దానిని నియంత్రించడం మీ ఆధ్వర్యంలో, ఇక్కడ నుంచే మొదలు కావాలని పవన్ కల్యాణ్ అన్నారు. దీంతో... పవన్ కల్యాణ్ చెప్పాలనుకున్న విషయాలను వీలైనంత సూటిగా, స్పష్టంగా అయ్యన్నకు చెప్పేశారని... గతంలో ఎన్నడూ లేనంత హుందాగా సభను నడపేలా చర్యలు తీసుకోవాలని పవన్ చెప్పకనే చెప్పారని అంటున్నారు! ఏది ఏమైనా.. అసెంబ్లీలో పవన్ ప్రసంగం.. స్పీకర్ కి చేసిన సూచనలు మాత్రం వైరల్ అనే చెప్పాలి.

## బాబు స్కీమ్స్‌కి ముహూర్తం రెడీ !

మొదటి వారం నుంచే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం చేసే సదుపాయాన్ని కలిపిస్తారని ఆ నాటి నుంచే అమలులోకి వస్తుందని అంటున్నారు. ఈ మేరకు తగిన ప్రతిపాదనలు రవాణా శాఖ తయారు చేస్తోంది. ప్రభుత్వం ఆ దిశగా డైరెక్షన్స్ కూడా ఇచ్చిందని అంటున్నారు. ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తే ఎంత ఖర్చు ఆర్టీసీకి అవుతుంది. ప్రభుత్వం ఏ విధంగా దాన్ని సమకూర్చుకోవాలి అన్న దాని మీదనే ఇపుడు కసరత్తు సాగుతోంది అని అంటున్నారు. అంతే కాదు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రతీ మహిళ ఇంటికీ అందిస్తామని టీడీపీ మరో హామీ ఇచ్చింది. దానిని కూడా జూలై నుంచి అమలు చేయడానికి సిద్ధం అవుతోంది అని అంటున్నారు. అయితే ఇందులో కొంత మార్పులు చేస్తున్నారు. ఈ సిలిండర్లను నెలకు ఒకసారి వంతున వరసగా మూడు నెలలకూ కాకుండా ప్రతీ నాలుగు నెలలకూ ఒక సిలిండర్ ని ఉచితంగా అందించాలని ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రభుత్వం మీద తక్షణ భారం ఉండదని అదే విధంగా ఏడాది పొడవునా ఈ పథకం గురించి ప్రచారం సాగుతుంది. వారిని సరైన సమయానికి అందిస్తూండడం జరుగుతుందని అంటున్నారు. అంటే జూలైలో ఒక సిలిండర్ ని ఉచితంగా ఇస్తే నవంబర్ లో మరోటి ఇస్తారు. ఇక చివరికి మార్చిలో ఇస్తారు అన్న మాట. ఇలా ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి ఎంతో వెసులుబాటు కూడా ఉంటుందని భావిస్తున్నారు. దాని ఇంపాక్ట్ కూడా చాలా ఎక్కువగానే ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ 800 రూపాయలు పైదాటి ఉంది. ఇలా ఏడాదిలో మూడు సిలిండర్లు ఇస్తే ఏకంగా రెండు వేల అయిదు వందల రూపాయల దాకా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందుతున్నట్లే అని అంటున్నారు. ఈ పథకం సక్సెస్ ఫుల్ గా చేస్తే మహిళా లోకం ఎప్పటికీ టీడీపీకే కట్టుబడి ఉంటుందని అంటున్నారు. ఇక పెన్షన్ పథకం తీసుకుంటే జూలైలో ఏకంగా ఏడు వేల రూపాయలను సామాజిక పెన్షన్ దారులు అందుకోబోతున్నారు. దానికి సంబంధించి కూడా మంత్రివర్గంలో చర్చిస్తారు అని అంటున్నారు. ఇలా మూడు పథకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపి పచ్చ జెండా ఊపుతుందని వాటి అమలుకు డేట్స్ కూడా ప్రకటించే అవకాశం ఉంది అని అంటున్నారు.

## ఇప్పుడు రెండు రాష్ట్రాలకు డీజీపీలు

చోట అభ్యసించారు. ఇద్దరి లక్ష్యం ఒకటే.. అనుకున్న విధంగానే సివిల్ సర్వీస్ కు ఎంపికయ్యారు. అత్యుత్తమ సర్వీస్ అందించిన వారిద్దరూ ఒకే సమయంలో రాష్ట్ర పోలీస్ బాస్ సీట్లో కూర్చున్నారు. వాళ్లిద్దరూ ఎవరో కాదు.. ఐపీఎస్ అధికారులు ద్వారకా తిరుమల రావు, శ్రీనివాస్.. గుంటూరుకు చెందిన ద్వారకా తిరుమల రావు ఏపి డిజిపి కాగా, నగరానికే చెందిన శ్రీనివాస్ పాండిచ్చేరి డిజిపిగా ఏడాది నుండి సేవలు అందిస్తున్నారు. వీరిద్దరూ గుంటూరులోని క్రిష్ణా నగర్ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి వరకూ చదుకున్నారు. ఆ తర్వాత పదో తరగతి పాటిబండ్ల శీతారామయ్య హైస్కూల్లో పూర్తి చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పిజి అభ్యసించారు. గుంటూరు నగరానికే చెందిన ద్వారకా తిరుమల రావు ఆ తర్వాత సివిల్స్ రాసి 1989లో ఏపి కేడర్ కే ఎంపికయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అనేక జిల్లాలో ఎస్పీగా సేవలందించారు. విభజన ఏపిలో విజయవాడ కమీషనర్ గా పనిచేసిన ద్వారకా తిరులరావును ప్రస్తుతం డిజిపి పదవి వరించింది. ఆయన డిజిపిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అయితే ఒంగోలు జిల్లాకు చెందిన శ్రీనివాస్ తండ్రి ఉద్యోగరీత్యా గుంటూరు వచ్చి స్థిరపడ్డారు. దీంతో శ్రీనివాస్ కూడా ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకూ తిరుమల రావుతో కలిసే చదువుకున్నారు. శ్రీనివాస్ 1990లో ఐపిఎస్ గా జమ్మూ కాశ్మీర్ క్యాడర్ కు ఎంపికయ్యారు. గత ఏడాది ఆయన పాండిచ్చేరి డిజిపిగా బాధ్యతలు స్వీకరించి కొనసాగుతున్నారు. వీరిద్దరూ మంచి స్నేహితులు. ఇప్పటికీ గుంటూరులో తాము చదువుకున్న పాఠశాలకు వస్తుంటారు. తమతో చదువుకున్న తమ స్నేహితులు ఒకే సమయంలో రెండు రాష్ట్రాలకు డిజిపిలుగా ఎంపిక కావడంతో వారి మిత్రుల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయింది.. వారి స్నేహితుడు హెూమియో వైద్యుడిగా చేస్తున్న ఓవి రమణ వీరిద్దరిని తమ పాఠశాలకు తీసుకొచ్చి.. సన్మానంచేసే ప్రయత్నాలు చేస్తున్నారు. వీరంతా కలిసి చదివిన పాటిబండ్ల శీతారామయ్య హైస్కూల్లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. పాటిబండ్ల శీతారామయ్య హైస్కూల్ సెక్రటరీ గా ఉన్న పాటిబండ్ల విష్ణుతో ఈ విషయాన్ని చర్చించి స్నేహితులిద్దరికీ ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి పోలీస్ శాఖలో అత్యన్నత పదవులను అలంకరించిన వీరిద్దరిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శీతారామయ్య హైస్కూల్ సెక్రటరీ పాటిబండ్ల విష్ణు చెప్పారు.

## బీజేపీ ఎంపీ వివాదస్పద వ్యాఖ్యలు

ఎంపీ, కేంద్ర మంత్రి, బీజేపీనాయకులు.. భూపతిరాజు శ్రీనివాసవర్మ నోరు జారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాజా తన పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన నోరు పారేసుకున్నారు. నాకు ఎంపీ సీటు వచ్చిన తర్వాత.. కూడా కొందరు ఎల్లో బ్యాచ్.. నాకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. నేను పోటీకి అనర్హుడినని.. టికెట్ ఇచ్చి వృధా చేశారని.. దీనిని రేపో మాపో వేరేవారికి(రఘురామరాజు పేరు చెప్పలేదు) ఇచ్చేస్తారని.. పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ.. నేనేంటో నేను నిరూపించుకున్నా. నరసాపురంలో విజయం దక్కించుకున్నా. ఇప్పటికైనా ఎల్లో మీడియా.. ఎల్లో బ్యాచ్ పద్దతిగా ఉండాలి అని వ్యాఖ్యానించారు. వాస్తవానికి ఆయన ఉద్దేశం ఏమైనా.. వ్యక్తిగతంగా మాత్రం వర్మకు కానీ.. బీజేపీకి కానీ.. నరసాపురంలోనే కాదు.. రాష్ట్రంలోనే విజయం దక్కించుకునేంత ఓటు బ్యాంకు లేదు. పైగా.. 2009లో ఇక్కడ నుంచే పోటీ చేసిన వర్మకు 11 వేల ఓట్లు వచ్చాయి. మరి అప్పుడు ఆయన సత్తా ఏమైంది? ఆయన ఎందుకు గెలవలేక పోయారు? అనేది ప్రశ్న. ఇక, ఇప్పుడు కూటమి బలంతో ఏకంగా 7 లక్షల ఓట్లు తెచ్చుకున్నారు. కానీ, ఆయన ఈ విషయాన్ని అంగీకరించలేక పోతున్నారు. కూటమిది, టీడీపీది ఏమీ లేదన్నట్టుగా భావిస్తున్నారు. వాస్తవం ఏంటంటే.. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల.. పార్టీకే ప్రమాదం. ఇదేసమయంలో కూటమిలో నూ చిచ్చు పెట్టే అవకాశం ఉంటుంది. ఇప్పుడే మొదలైన కూటమి ప్రయాణంలో తొలి అడుగులు ఇలా ఉంటే.. ఐదేళ్లు గడిచేసరికి ఎలాంటి పరిస్థితి వస్తుందో ఊహించలేం. సో.. ఇప్పటికైనా ఇలాంటి వారికి చెక్ పెట్టాల్సిన అవసరం రాష్ట్ర, కేంద్ర బీజేపీ నాయకత్వాలకు ఉంది. మంచికో.. చెడుకో.. ఇప్పుడు ఆయన అనేశారు. ఇక, మీదటైనా జాగ్రత్తలు తీసుకోకపోతే.. బీజేపీకి , కూటమికి కూడా ఇబ్బందులు తప్పవు.

## 'రెడ్‌బుక్' రాజకీయం లేనట్టేనా?

అర్ధరాత్రి వరకు కూడా.. ధర్నాలు నిరసనలు చేశారు. ఇదేసమయంలో పార్టీకి అండగా ఉన్నారు. ఇదంతా కూడా.. నారా లోకేష్ ఇచ్చిన రెడ్ బుక్ టానిక్కే కారణం. ఇప్పుడు పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో రెడ్ బుక్ సంగతిని నారా లోకేష్ ఏం చేస్తారనే విషయంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. పార్టీ అధికారం చేపట్టి పది రోజులు అయిపోయింది. ఈ నేపథ్యంలో రెడ్ బుక్‌లో నారా లోకే ష్ నమోదు చేసుకున్న పేర్ల వారీగా చర్యలు ఉంటాయా? ఉంటే ఎలా ఉంటాయని వారు చూస్తున్నారు. అయితే.. ఎన్నికలకు ముందు.. నారా లోకేష్ రెడ్ బుక్ విషయంలో సంచలన వ్యాఖ్యలు చేసినా.. గెలిచిన తర్వాత ఆ బుక్ ఊసెత్తడం మానేశారు. కనీసం.. రెడ్ బుక్ అన్న పదం కూడా.. ఇప్పటి వరకు ఆ యన నోటి నుంచి రాలేదు. దీంతో నారా లోకేష్ ఇక, రెడ్ బుక్ సంగతిని మరిచిపోయారా? లేక.. జాలిపడి వదిలేశారా? అనే చర్చ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య జోరుగా సాగుతోంది. అయితే.. దీనికి మరో కారణం ఉందని తెలుస్తోంది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు కక్ష పూరిత, కుట్ర పూరిత రాజకీయాలకు దూరంగా ఉండాలని.. ప్రజలు భారీ విజయం అందించిన నేపథ్యంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తేల్చి చెబుతున్నారు. ఇటు సభలోనూ.. అటు పార్టీ నాయకులతోనూ ఆయన ఇదే మాట చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే రెడ్ బుక్ ఆధారంగా చర్యలు తీసుకునేందుకు చంద్రబాబు ఇష్టపడడం లేదని పార్టీ సీనియర్లు చెబుతున్నాయి. అయిందేదో అయిపోయింది.. ఇప్పుడు కక్షలు కార్పణ్యాలతో కాలం గడిపే పరిస్థితి లేదని చంద్రబాబు అంటున్నారు. గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టడం.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన నిర్ణయించుకున్న దరిమిలా.. రెడ్ బుక్ సంగతి ఇక, మరిచిపోవడమేనని అంటున్నారు.

## వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి

వైష్ణవి....తండ్రి సహకారంతో రాజధాని కోసం, పోలవరం కోసం విరాళం ఇవ్వడం ఎంతో గొప్ప విషయం అన్నారు. నేటి యువతకు వైష్ణవి ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఇలాంటి యువత కలలు తమ ప్రభుత్వం నిజం చేస్తుందని చంద్రబాబు అన్నారు. ఎటువంటి లాభాపేక్షలేకుండా ఇంత చిన్న వయసులో ఇంత గొప్ప మనసు చాటిన వైష్ణవిని సీఎం శాలువా కప్పి సత్కరించారు. స్ఫూర్తి దాయకంగా నిలిచిన వైష్ణవిని సీఎం అమరావతి కి బ్రాండ్ అంబాసిడర్ గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. వైష్ణవి విజయవాడలోని ఓ మెడికల్ కాలేజ్ లో ప్రస్తుతం ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఈ సందర్భంగా వైష్ణవితో పాటు, ఆమె తండ్రి అంబుల మనోజ్ ను సిఎం చంద్రబాబు అభినందించారు.

## షర్మిల ఉన్నంతవరకూ జగన్ సీఎం కాలేడా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : ఒకనాడు జగనన్న వదిలిన బాణాన్ని అని చెప్పుకుని వైసీపీ తరఫున ప్రచారం చేసిన చెల్లెలు షర్మిల 2024 ఎన్నికల్లో ఎదురొచ్చింది. అదే బాణం వైసీపీ గుండెల్లో గుచ్చింది. ఫలితం అందరికీ తెలిసిందే. వైసీపీ పార్టీ పెట్టాక ఎన్నడూ చూడని ఘోర ఓటమిని మూటకట్టుకుంది. జస్ట్ 11 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే వచ్చాయి. దాంతో వైసీపీ ఇపుడు పూర్తిగా నీరసం పడింది. రాజకీయ రాదారి తెలియక సతమతమవుతోంది. వైసీపీని షర్మిల బాగా దెబ్బ తీసింది అని ఎన్నికల ఫలితాల తరువాత వచ్చిన సమీక్షలు తెలియచేసాయి. నోటా కంటే తక్కువ ఓటు బ్యాంక్ తో వెనకబడి ఉన్న కాంగ్రెస్ ఒక్కసారిగా ముందుకు వచ్చింది. ఆ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వచ్చాయి. చాలా చోట్ల వేలల్లో ఓట్లు దక్కాయి. ఏకంగా 2.8 శాతం ఓటు షేర్ కాంగ్రెస్ కి ఈ ఎన్నికల్లో దక్కింది. ఇలా కాంగ్రెస్ కి వచ్చిన ఓట్లు అన్నీ వైసీపీని చీల్చినవే అని అంటున్నారు. ఈసారి ఎన్నికలు హెూరా హెూరీగా సాగాయి. ప్రతీ ఒక్క ఓటూ అత్యంత ముఖ్యమైనదిగా మారింది. దాంతో కాంగ్రెస్ పార్టీ ఏపీ ప్రెసిడెంట్ గా వైఎస్ షర్మిల ఉండడంతో పాటు జగన్ కి వ్యతిరేకంగా ప్రచారం చేయడంతో వైసీపీకి తీవ్ర స్థాయిలో నష్టం చేకూర్చింది. దాంతో వైసీపీ ఓటు బ్యాంక్ బాగా తగ్గిపోయింది. నిజానికి వైసీపీకి 2014 నాటికి కూడా 45 శాతం ఓటు బ్యాంక్ ఉంది. ఎట్టి పరిస్థితిలోనూ ఆ ఓటు బ్యాంక్ తగ్గేది కాదు, కానీ ఆ అయిదు పర్సంటేజి కాంగ్రెస్ గండి కొట్టేసింది. అలాగే ఏపీలో ఉన్న ఎస్సీ ఎస్టీ రిజర్వుడ్ సీట్లలో అత్యధిక భాగం వైసీపీ ఖాతాలో పడాల్సినవి ఉన్నా కాంగ్రెస్ ఓట్ల చీలిక వల్లనే అవి పూర్తిగా పోయాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో షర్మిల పీసీసీ చీఫ్ గా ఈసారి మరింత దూకుడు చూపిస్తారు అని అంటున్నారు. ఆమె కేవలం మూడు నెలల కాలంలోనే తన సత్తా చాటుతూ వైసీపీకి దెబ్బ కొట్టారు. ఆమె చేతిలో అయిదేళ్ల కాలం ఉంటే ఆమె జనంలోకి వెళ్ళి ఆందోళనలు చేపట్టి కాంగ్రెస్ కి కొత్త ఊపు తీసుకుని రావడం ఖాయమని అంటున్నారు. ఇక ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ మరింతగా పుంజుకుంటే అది వైసీపీకే తీవ్రమైన విఘాతం కలిగిస్తుందని అంటున్నారు. ఫలితాలు వచ్చిన వెంటనే ఢిల్లీ వెళ్ళి కాంగ్రెస్ అగ్ర నేతలను కలసి వచ్చిన షర్మిల తన యాక్షన్ ప్లాన్ ని రెడీ చేస్తున్నారు. సంస్థాగతంగా కాంగ్రెస్ ని బలోపేతం చేస్తామని చెబుతున్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ లోకి ఇతర పార్టీల నుంచి వలసలు ఉంటాయని ఆమె వైసీపీని ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేయడం బట్టి చూస్తే ఆమెకు కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన టాస్క్ ఏంటో అర్ధం అవుతుంది. ఈ ఎన్నికల్లో వైసీపీని అధికారంలో నుంచి దించిన కాంగ్రెస్ ఇక మీదట తన ఓటు బ్యాంక్ ని వెనక్కి తెచ్చుకునే పనిలో పడుతుందని అంటున్నారు. ఇక వైసీపీ అధినేత జగన్ కి యాంటీగా పీసీసీ చీఫ్ గా షర్మిలను కొనసాగించాలని కాంగ్రెస్ నిర్ణయించడం వెనక వ్యూహాలు కూడా అందరికీ తెలిసిందే.

కాంగ్రెస్ లోకి వైసీపీ నేతలను ఆహ్వానించడం కోసమే అని అంటున్నారు. కేంద్రంలో చూస్తే ఈసారికి బీజేపీ సొంత మెజారిటీని సాధించలేకపోయింది. 2029 నాటికి కాంగ్రెస్ మరింతగా బలపడుతుంది. ఆ ప్రభావం ఏపీలో కూడా గట్టిగానే ఉంటుంది. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తుంది అనుకుంటే వైసీపీ నుంచి చాలా మంది నేతలు విడిచి పోవడం ఖాయమని అంటున్నారు. దాంతో జగన్ కి టీడీపీ కూటమితో పోరాటం ఒక ఎత్తు అయితే కాంగ్రెస్ నుంచి వచ్చే ప్రమాదాన్ని ఎదుర్కోవడం మరో ఎత్తు అని అంటున్నారు. ఒక్క శాతం ఓటు ఇటు నుంచి అటు టర్న్ అయినా వైసీపీకి 2029 ఎన్నికల్లో సైతం అధికారం దక్కడం కష్టమే అని అంటున్నారు. ఇక వైఎస్సార్ ని ప్రేమించే వారు కేవలం వైసీపీలోనే లేరు. వారు వైసీపీ నచ్చకపోతే కాంగ్రెస్ నే ఎంచుకుంటారు. అలా ఓట్లు చీలడం ఖాయమని అంటున్నారు. అలా షర్మిల రాబోయే రోజులలో మరింతగా విజృంభిస్తారు అని అంటున్నారు. దాంతో ఆమె ఎంత దూకుడు చేస్తే అంతగా వైసీపీ నష్టపోవడం ఖాయమనే అంటున్నారు. ఇపుడున్న రాజకీయ పరిణామాలు పొలిటికల్ సినారియో 2029 నాటికి ఉండదు. పూరిగా మారుతుంది. జనసేన టీడీపీ కలసి పోటీ చేస్తే కోస్తా జిల్లాలో వారి బలం కొంత తగ్గినా పై చేయిగానే నిలుస్తారు. అదే టైం లో విపక్షంలో ఉన్న వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటుని ఏకమొత్తంగా తీసుకోకుండా కాంగ్రెస్ బలం పెరిగితే మాత్రం మళ్లీ ప్రతిపక్షానికే వైసీపీ పరిమితం అవుతుందని అంచనాలూ ఉన్నాయి. మొత్తానికి షర్మిల కాంగ్రెస్ చీఫ్ గా ఉన్నంతవరకూ వైసీపీకి జగన్ కి ఇబ్బందే అంటున్నారు. జగన్ మళ్లీ సీఎం కాలేదని కూడా విశ్లేషణలు ఉన్నాయి.

## నిజామాబాద్‌లో బీఆర్ఎస్‌ను ఊడ్చేయాలన్నదే ప్లాన్!

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** : తెలంగాణలో రాజకీయ సమీకరణాలు రోజురోజుకూ మారుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ బలం పెరుగుతుండగా.. గత ఎన్నికల్లో ఓటమితో ఢీలా పడ్డ బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని కేసీఆర్‌ను దెబ్బతీసేలా రేవంత్ సాగుతున్నారు. ఇప్పటికే నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరారు. మరో 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఖమ్మం ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ ఖాళీ అయింది. మిగతా జిల్లాలోనూ అదే విధంగా చేయాలని రేవంత్ లక్ష్యం పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు నిజామాబాద్‌పై రేవంత్ ఫోకస్ పెట్టారనే టాక్ వినిపిస్తోంది. నిరుడు తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాల్లో గెలిచింది. బీఆర్ఎస్ 39 స్థానాలకే పరిమితమైంది. ఆ 39లో ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4 చోట్ల కాంగ్రెస్ గెలిచింది. రెండు చోట్ల బీఆర్ఎస్ నెగ్గింది. మూడు స్థానాల్లో బీజేపీ జయకేతనం ఎగురవేసింది. నిజామాబాద్, కామారెడ్డిలో కలిపి బీఆర్ఎస్ గెలిచిన రెండు స్థానాల్లో బాన్సువాడ ఒకటి. ఇప్పటికే బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇక మిగిలింది బాల్కొండ. ఇక్కడ వేముల ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇప్పుడు వేముల ప్రశాంత్ రెడ్డిని కూడా కాంగ్రెస్‌లో చేర్చుకునే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయని తెలిసింది. త్వరలోనే ఆయన కూడా కారు దిగే అవకాశం ఉందనే చర్చ జోరుగా సాగుతోంది. అదే జరిగితే అప్పుడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ నుంచి ఒక్క ఎమ్మెల్యే కూడా ఉండరు. ఖమ్మం లాగే ఇక్కడా బీఆర్ఎస్ జీరోకు చేరుతుంది. అదే క్రమంలో మిగతా జిల్లాల్లోనూ బీఆర్ఎస్‌ను జీరోను చేయడమే రేవంత్ లక్ష్యంగా కనిపిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## అమెరికా కొత్త వీసా రూల్స్.. మనపైనే అత్యధిక ప్రభావం!




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : అమెరికా ప్రభుత్వం హెచ్1బీ, ఎల్1 వీసాల నిబంధనల్లో మార్పులు తీసుకురానుందనే వార్త హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా హెచ్1బీ వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తే దాని వల్ల ప్రధానంగా నష్టపోయేది భారతీయులేనని చెబుతున్నారు. అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునేవారికి హెచ్1బీ వీసా ఇస్తారనే విషయం తెలిసిందే. ఈ వీసాను పొందడం ద్వారానే భారత్ నుంచి ఏటా భారీ సంఖ్యలో సాఫ్టువేర్ ఇంజనీర్లు, ఇతర నిపుణులు అమెరికా వెళ్తున్నారు. ఏటా అమెరికా విడుదల చేస్తున్న హెచ్1బీ వీసాల కోటాలో అత్యధికం భారతీయులే దక్కించుకుంటున్నారు. ప్రస్తుతం అమెరికాలో శాశ్వత నివాసం (పౌరసత్వం) పొందిన భారతీయులను మినహాయిస్తే ఉద్యోగాలు చేస్తున్నవారిలో అత్యధికం హెచ్1బీ వీసా తీసుకుని వెళ్లినవారే కావడం గమనార్హం. అయితే ఇప్పుడు హెచ్1బీ వీసాల విషయంలో యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్సీఐఎస్) కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టడానికి సిద్ధమవుతోందని వార్తలు వచ్చాయి. ఏయే నిబంధనలను ప్రతిపాదించనున్నారో జూలై 8న వెల్లడి కానుంది. ఆ రోజు హెచ్1బీ వీసాలకు సంబంధించి ప్రతిపాదన నిబంధనలను యూఎస్సీఐఎస్ విడుదల చేయనుంది. హెచ్1బీ వీసాలకు సంబంధించి అమెరికా ప్రభుత్వం పలు నిబంధనలను తీసుకురానుందని తెలుస్తోంది. మీడియా వర్గాల సమాచారం మేరకు హెచ్-1బీ వీసాల పొడిగింపునకు 4,000 డాలర్లు, కంపెనీలు స్పాన్సర్ చేసే ఉద్యోగులకు ఇచ్చే ఎల్-1 వీసాల పొడిగింపునకు 4,500 డాలర్ల రుసుము విధించనున్నారని చెబుతున్నారు. అలాగే 9/11 రెస్పాన్స్, బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ ఫీజులను కూడా ప్రవేశపెట్టే ప్రతిపాదనలు ఉన్నాయంటున్నారు. బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ ఫీజు ప్రస్తుతం ప్రారంభ వీసా దరఖాస్తులు, కంపెనీల మార్పులకు మాత్రమే వర్తిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కొత్త వీసా నిబంధనలను ఈ ఏడాది చివరలో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత అమల్లోకి తీసుకురావచ్చని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. హెచ్1బీ వీసాకు సంబంధించి కొత్త నిబంధనలను అమెరికా ప్రభుత్వం అమల్లోకి తెస్తే భారతీయులకు ఇబ్బందులు తప్పవంటున్నారు. ఇప్పటికే ఈ వీసాలు పొంది అమెరికాలో ఉద్యోగం చేసుకుంటున్నవారు తమ వీసా పొడిగింపునకు మరింత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అలాగే హెచ్1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునే లక్షలాది మంది భారతీయులు కూడా ఈ పెరిగే రుసుమును చెల్లించకతప్పదు.

# ఎడిటర్ వాయిస్

## ఇప్పుడా కరువు పరిశీలన..?

గత ఏడాది రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితుల పరిశీలనకు ఒకవైపు వర్షాలు..మరో వైపు ఖరీఫ్ పనులకు రైతులు సిద్ధమవుతున్న సమయంలో కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించడం విస్తుగొలుపుతోంది. నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి అన్నదాతలు, గ్రామీణ ప్రజల ఇక్కట్ల గురించిన శ్రద్ధ ఏపాటిదో ఇది తేటతెల్లం చేస్తోంది. కరువు సాయం కోసం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించగా కేంద్ర ప్రభుత్వం 'స్పందించి', బృందాన్ని ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయి పరిశీలనకు పంపే సమయానికి మరుసటి ఏడాది రుతుపవనాలు వచ్చేశాయి. బుధ, గురు వారాల్లో కేంద్ర బృందం పర్యటించి కరువును 'అంచనా' వేసింది. వర్షపు జల్లుల మధ్యే కర్నూలు జిల్లాలో బృందం పర్యటించింది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో అనంతపురం జిల్లాలో రైతులు పంట పొలాలను సిద్ధం చేస్తున్నారు. ఆ పనుల మధ్యే రైతులతో బృందం సభ్యులు మాట్లాడారు. నెల్లూరు జిల్లాల్లో మెట్ట ప్రాంతాల్లో కరువు బృందం పర్యటన సాగింది. కరువు తీవ్రతపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌లు తిలకించారు. కర్నూలు, శ్రీ సత్యసాయి, నెల్లూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో పర్యటించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఆరు జిల్లాల్లోని 87 మండలాల్లో కరువు నెలకొందని, రబీ సీజన్‌లో పంటలు దెబ్బతిన్నాయని సమీక్షలో పాల్గొన్న రాష్ట్ర అధికారులు తెలిపారు. 2.52 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, రైతులు రూ.228 కోట్ల మేర నష్టపోయారని వివరించారు. 'శనగ, జొన్న పంటల దిగుబడి 75 శాతం వరకు తగ్గిపోయింది. సాగుచేసిన ప్రతి ఎకరాకు బీమా సదుపాయం కల్పించాలి. 50 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, డ్రిప్పులు, స్ప్రింక్లర్ పైపులు అందించాలి. పంట నష్టపరిహార పరిమితిని రెండు హెక్టార్ల నుండి నాలుగు హెక్టార్ల వరకు పెంచాలి. నష్టపరిహారాన్ని ఎకరాకు రూ.నాలుగు వేల నుంచి రూ. పది వేలకు పెంచాలి. పశుగ్రాసం లేక పశువుల పోషణ భారంగా మారిందని, దాణాలేక అల్లాడుతున్నాయని పాడి రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. పశుగ్రాసాన్ని సబ్సిడీతో అందివ్వాలి' అని కరువు బృందం సభ్యులను కోరారు. సమస్యను కేంద్ర ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లి సాయం అందేలా ప్రతిపాదనలు పంపిస్తామని బృందం సభ్యులు ఎప్పటి మాదిరిగానే హామీ ఇచ్చారు. కరువు ప్రాంత రైతాంగానికి ఈ తంతు బాగా తెలిసిందే! నిరుడొచ్చిన కరువు గురించి పరిశీలనా బృందాలను ఈ ఏడాది పంపించినంత 'ఉదారత్వం' కేంద్ర ప్రభుత్వానిది! తమది రైతు ప్రభుత్వమని గట్టిగా బాకాలూదిన గత రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వవలసిన ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా పరిహారం చెల్లించకపోవడం మరో వంచన. వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రంలో నిరంతర కరువు పీడిత ప్రాంతాల్లోని వ్యవసాయదారుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమానుష వైఖరికి ఇదో నిదర్శనం. కేంద్రం నుండి సహాయం రాలేదన్న పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడం లేదు. పేరుకు డ్రౌట్ మాన్యువల్ వున్నప్పటికీ దాన్ని అమలు చేసిన పాపాన పోలేదు. కరువు, వరదలు, తుపాన్లు సంభవించినపుడు బాధితులకు కేంద్రం ఇచ్చే సహాయం వారి దయాదాక్షిణ్యం కాదు. అది బాధ్యత. ఇటువంటి సందర్భాల్లో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం కోసం రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు గట్టిగా కృషి చేయాలి. కానీ సిపిఎం, సిపిఐ, వామపక్షాలు, కొన్ని ప్రజా సంఘాలు ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రధాన పార్టీలైన టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు బిజెపి అడుగులకు మడుగులొత్తుతు న్నాయి. వారి మెతక వైఖరి మూలంగానే కేంద్ర పాలకులకు ఈ రాష్ట్రం అంటే చులకనగా ఉంది. కేంద్రంలోని ప్రభుత్వ మనుగడకు ఈ రాష్ట్రంలోని టిడిపి, జనసేన పార్టీల మద్దతు కీలకంగా ఉన్న ఈనాటి పరిస్థితులలోనైనా వారి వైఖరి మారాలి. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి రావలసిన నిధులను రప్పించాలి. రాష్ట్రంలో ప్రతిపక్ష స్థానానికి పోయిన వైసిపి పార్లమెంటులో తనకున్న బలంతో కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి. అలాగాకుండా ఈ మూడు పార్టీలు గత పదేళ్ల మాదిరిగా బిజెపికి వంత పాడితే రాష్ట్ర ప్రజలు సహించబోరు. ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో అప్పుడు తప్పక చెబుతారు. తస్మాత్ జాగ్రత్త!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# చరిత్రకు మసిపూత



గతంలో ఏం జరిగిందో, ఎలా జరిగిందో చరిత్ర చెప్పాలి. దానిని ఒక పాఠంగానో, గుణపాఠంగానో తీసుకొని వర్తమానంలో ప్రవర్తించాలి. తదనుగుణంగా భవిష్యత్తుని నిర్మించుకోవాలి. జరిగిన దానిని జరిగినట్టుగా చరిత్రలో నమోదు చేస్తే-దానిలోని మంచిచెడ్డలను బేరీజు వేసుకునే బృహత్తర బాధ్యతను అధ్యాపకులు, అభ్యాసకులూ చేస్తారు. ఏ దేశంలో అయినా, ఏ కాలంలో అయినా చరిత్రకు ఉన్న ప్రాధాన్యత, ప్రయోజనమూ ఇది. అలాంటి చరిత్రకు మసిపూసి, దేశ ప్రజలను, అందునా భావి భారత పౌరులనూ మభ్యపెట్టాలని చూస్తోంది కేంద్రంలోని మోడీ-షా ప్రభుత్వం! 2014లో మోడీ అధికారంలోకి వచ్చింది మొదలు-పరివార శక్తులు చెప్పే వక్రీకరణ పాఠాలనే పాఠ్య పుస్తకాల్లో పొందుపర్చేందుకు పనిగట్టుకొని ప్రయత్నిస్తోంది. ఉన్నత విద్యా సంస్థల ముఖ్య స్థానాల్లో ఆరెస్సెస్ నేపథ్యమున్న వ్యక్తులను కూచోబెట్టి, పాఠ్య పుస్తకాలను కాషాయీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగానే ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల్లో మత సామరస్యాన్ని బోధించే పాఠాలను ఒక్కటొక్కటిగా అటకెక్కించారు. వివిధ రామాయణాల తులనాత్మక అధ్యయనాన్ని ఒక విశ్వవిద్యాలయం సిలబస్ నుంచి ఎత్తివేశారు. భగత్‌సింగ్ భావాలనుబీ మత వివక్ష గురించి ఫూలే, అంబేద్కర్ చెప్పిన సంగతులను పాఠాల్లోంచి తొలగించారు. స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో వీసమెత్తు పోరాట పాత్ర లేని సావర్కర్ వంటి లొంగుబాటు నేతలను గొప్ప యోధులుగా చిత్రీకరించే బోధనలను బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. అండమాన్ జైల్లో బందీగా ఉన్న సావర్కర్ రాత్రివేళల్లో బుల్‌బుల్ పిట్ట రూపంలో బయటికొచ్చి, దేశంలో తిరుగాడేవాడని పిట్టకథలను కర్ణాటక పాఠశాలల్లో వినిపించారు. విజ్ఞానంతో, వివేకంతో, వివేచనా శక్తితో మోసులెత్తాల్సిన విద్యార్థుల మెదళ్లను అబద్ధాలతోనూ, అశాస్త్రీయ అంశాలతోనూ నింపే ప్రయత్నం చేశారు. తాజాగా 12వ తరగతి రాజకీయశాస్త్రం పాఠ్యపుస్తకంలో బాబ్రీ మసీదు అంశానికి సంబంధించిన పాఠాన్ని వాస్తవాలకు విరుద్ధంగా మార్చేశారు. బాబ్రీ మసీదు అన్న మాటను పూర్తిగా ఎత్తేసి, మూడు గోపురాల నిర్మాణంగా పేర్కొన్నారు. అది రామజన్మభూమి అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్టుగా అసత్యాన్ని జోడించారు. మూడు దశాబ్దాల క్రితం-1992 డిసెంబరు 6వ తేదీన జరిగిన బాబ్రీ మసీదు కూల్చివేత దుర్మార్గం చరిత్ర పుటల్లో, దేశ ప్రజల హృదయాల్లో ఇంకా పచ్చి పచ్చిగానే ఉంది. అది స్వతంత్ర భారతదేశంలో జరిగిన అత్యంత దురుద్దేశపూరిత విధ్వంస ఘట్టం. ఆరెస్సెస్, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్ వంటి మతోన్మాద సంస్థలు మూకుమ్మడిగా చేపట్టిన ఈ కూల్చివేత ఉదంతం దేశంలో తీవ్రమైన అశాంతికి, అల్లర్లకు, మతతత్వ ఘర్షణలకూ కారణమైంది. వేలాదిమంది అమాయక ప్రజలూ మత కొట్లాటల్లో ప్రాణాలు కోల్పోవటానికిబీ ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులు ధ్వంసం కావటానికీ దారి తీసింది. ప్రజలను తీవ్ర ఉద్వేగాల్లో ముంచెత్తి, ఆ ఉన్మాదపు మంటల్లో రాజకీయంగా లబ్ధి పొందటానికి ప్రయత్నించింది బిజెపి. భారత స్వాతంత్ర్యోద్యమం నెలకొల్పిన ఘనమైన వారసత్వానికి గండి కొట్టిబీ సామరస్యానికి, సమైక్యతకు చిల్లులు పెట్టి, మెజారిటీ, మైనారిటీ వాదాలతో అధికార పీఠానికి మెట్లు పేర్చుకొంది. ఈ చారిత్రక సత్యాన్ని మరుగున పర్చి, రామాలయ నిర్మాణం గురించి గొప్పలు చెప్పే పనిని ఎన్‌సిఇఆర్‌టి నెత్తిన వేసుకొంది. ఈ మసిపూతల మీద దేశవ్యాప్తంగా విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలూ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తుంటే- ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ దినేశ్ ప్రసాద్ సక్లాని స్పందించిన తీరు విడ్డూరంగా ఉంది. "విద్యార్థులు అల్లర్లు, హింసాత్మక సంఘటనల గురించి తెలుసుకొని అణగారిపోకుండా ఆశావహంగా పాఠాలను మార్చటంలో తప్పేముంది?" అని ఎదురు ప్రశ్న వేశారు. చరిత్రను చరిత్రలా చెప్పే బదులు దానిలో అబద్ధాలను జొప్పించాల్సిన పనేమిటి? బిజెపికి నచ్చినట్టు, కాషాయ శక్తులు మెచ్చినట్టు పాఠాలను మార్చేస్తే-ఇక చదువులకు అర్థం ఏముంది? మన రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను అపహాస్యం చేసే ఇలాంటి వక్రీకృత చరిత్రను ప్రజాస్వామిక, లౌకికవాదులు ఎవరూ అంగీకరించరు. చరిత్రకు మసి పూసిన వాళ్లు రేపు కచ్చితంగా చరిత్ర హీనులవుతారు!


## హెల్త్ వాయిస్

# ఆప్రికాట్.. ఆరోగ్యానికి ఎంతో మేలు



వర్షాకాలం దొరికే పండ్లలో ఆప్రికాట్ ఒకటి. తినడానికి చాలా రుచిగా ఉంటాయి. ఎండిన ఆప్రికాట్ల రుచైతే ఇంకా బాగుంటుంది. రుచికే కాదు, ఇవి ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. డ్రై ఆప్రికాట్లు ఆరోగ్యవంతంగా ఉంచడంలో, అనేక వ్యాధులను దూరం చేయడంలో సహాయపడతాయి. శరీరానికి సమృద్ధిగా పోషకాలు అందుతాయి. ఆప్రికాట్‌లో ప్రోటీన్, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. కెరోటినాయిడ్స్ వంటి ఫైటోకెమికల్స్ ఎండిన ఆప్రికాట్‌లలో ఉంటాయి. ఈ పోషకాలన్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ పండు తినడం వల్ల ఏయే వ్యాధులను చెక్ పెట్టోచ్చో ఇప్పుడు తెలుసుకుందాం. ఆప్రికాట్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కదలికల్ని మెరుగుపరచి, మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. అదేవిధంగా ఈ పండ్లలో విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తుంది. ఇది కంటిచూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫ్రీరాడికల్స్ వల్ల జరిగే నష్టం నుంచి కాపాడుతుంది. ఆప్రికాట్‌లోని ఫైబర్ రక్తంలో కొలెస్ట్రాల్ కరిగించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గాలనుకునే వారు కూడా ఆప్రికాట్ తినొచ్చు. ఎముకల బలానికి అవసరమయ్యే కాల్షియం, ఐరన్, రాగి, మాంగనీస్, ఫాస్పరస్ వంటి ఆవశ్యక మూలాలు ఆప్రికాట్లలో పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. అలాగే ఆప్రికాట్లలో రోగనిరోధక శక్తిని పెంపొందించే అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి అనేక అనారోగ్య సమస్యల నుండి బయటపడేస్తాయి. వీటిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి దోహదపడుతుంది. తద్వారా రక్తహీనతకు చెక్ పెట్టవచ్చు. అదేవిధంగా శరీరానికి వేడి నుంచి ఉపశమనం అందించే లక్షణాలు ఉన్నాయి. అలాగే ఇందులోని యాంటీ ఇంఫ్లమేటరీ లక్షణాలు వాపు, నొప్పి వంటి వాటిని తగ్గిస్తాయి. ఆప్రికాట్లలో విటమిన్ సి, విటమిన్ ఎ తో పాటు ఫైటో న్యూట్రియెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా చేయడంలో సహాయపడతాయి. క్యాన్సర్ నివారిణిగా సహాయపడే కెరోటినాయిడ్స్, యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు ఆప్రికాట్లలో అధికంగా ఉన్నాయి. క్రమం తప్పకుండా ఆప్రికాట్లు తినడం ద్వారా క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చు.

# జుట్టు సమస్యలను దూరంచేసే సహజ ప్యాకులు



చాలామంది జుట్టు సంరక్షణ కోసం మార్కెట్లో దొరికే వివిధ రకాల ఉత్పత్తులను వాడుతుంటారు. వీటిలోని రసాయనాల వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇంట్లో సహజ సిద్ధమైన పదార్థాలతో వివిధ రకాల హెయిర్ ప్యాక్స్ తయారు చేసుకొని అందమైన, ఆరోగ్యమైన, జుట్టును ఎలా పొందవచ్చో చూద్దాం..

పెరుగు, ఉసిరి పొడి, మందార పొడి : కొద్దిగా మందార పొడి, ఉసిరి పొడి, పెరుగు కలిపిన మిశ్రమాన్ని జుట్టుకు మర్దనా చేసి అరగంట తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. మందార పొడిలో సమృద్ధిగా ఉండే ఎమైనో యాసిడ్లు జుట్టు ఎదుగుదలకు తోడ్పడతాయి. ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ జుట్టు ఆరోగ్యానికి సహాయపడి, రాలడాన్ని తగ్గిస్తాయి. పెరుగులోని మంచి బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. మెంతులు, పెరుగు : నాలుగు టేబుల్ స్పూన్ల మెంతులను ఐదు టేబుల్ స్పూన్ల పెరుగులో రాత్రిపూట నానబెట్టాలి. ఉదయం ఈ మిశ్రమాన్ని మెత్తగా మిక్సీ పట్టి, తలకు పట్టించాలి. ఒక గంట తర్వాత గోరు వెచ్చని నీటితో స్నానం చేయాలి. మెంతుల్లో ప్రోటీన్, ఐరన్, ఫ్లేవనాయిడ్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జుట్టును దృఢంగా చేస్తాయి. పెరుగు జుట్టుని ప్రకాశవంతంగా, పట్టులా మారుస్తుంది.

కరివేపాకు, మందారం, కొబ్బరి నూనె : ఒక పాన్‌లో రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె, పది కరివేపాకులు వేసి మరిగించాలి. చల్లా రాక ఈ నూనెతో మసాజ్ చేసుకోవాలి. 45 నిమి షాల తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. కరి వేపాకులో యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, బీటా కెరోటిన్, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. ఇది జుట్టు ఎదుగుదలకు తోడ్పడుతుంది. కొబ్బరి నూనెలోని విటమిన్లు జుట్టును బలంగా ఉంచుతాయి.

ఉసిరి పొడి, ఇండిగో : రెండు టేబుల్ స్పూన్ల ఉసిరి పొడి, నాలుగు టేబుల్ స్పూన్ల ఇండిగో పొడి పేస్టులా కలిపి తలకు పట్టించి 20 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. ఇలా చేస్తుండడం వల్ల జుట్టు నల్లబడుతుంది.

ఆముదం : కేశ సంరక్షణకు ఆముదం చాలా మంచిది. జుట్టుని ఒత్తుగా ఉంచుతుంది. ఆముదంలో ఫ్యాటీ యాసిడ్లు, ఇతర ప్రోటీన్లు జుట్టుని ప్రకాశవంతంగా మారుస్తాయి. చుండ్రు సమస్యను దూరం చేస్తాయి.

## కిడ్స్ వాయిస్

# అమ్మకి ఇల్లు కట్టడం



ఆ రోజు ఆదివారం కావడంతో తల్లిని చూడ్డానికి స్వగ్రామం వెళ్ళాడు శంకరం. తల్లి క్షేమ సమాచారాలు తెలుసుకున్నాడు. 'నాయనా ఈ గదిలో బల్బు పనిచేయలేదు. లక్ష్మణరావుకి చూపించి బాగు చేయించు. పెరట్లో కిటికీ తలుపు ఊడిపోతోంది. అది కూడా బాగుచేయించు.' అంది ముసలి తల్లి. 'ఇప్పుడు సమయం లేదమ్మా! మళ్ళీ వారం తప్పకుండా చేయిస్తాను' అన్నాడు శంకరం. 'నువ్వు అమ్మకి ఇల్లు కడతావురా నాకు తెలుసు' అంది తల్లి. 'అమ్మా ఎందుకలా అన్నావో కాస్త చెప్పవా?' అని అడిగాడు శంకరం. పూర్వం శివలింగపురంలో సత్తవ్వ ఒక పూరి గుడిసెలో నివసించేది. ఆమెకు చిన్నతనంలోనే రాజయ్యతో పెళ్ళయింది. కన్నవారి ఊరు అత్త వారి ఊరు అదే కావటంతో సత్తవ్వకి మరో ప్రపంచం తెలియకుండా పోయింది. ముగ్గురు పిల్లలు పుట్టాక భర్త కాలం చేశాడు. ఉన్న కొద్దిపాటి పొలాన్ని సాగు చేస్తూ పిల్లల్ని పెంచి పెద్ద చేసింది. హాస్టల్లో ఉంచి చదివించింది. పిల్లలు బాగా చదువుకుని ప్రయోజకులయ్యారు. పిల్లలకు పెళ్ళిళ్ళు చేసింది. వాళ్లంతా పట్నాల్లో స్థిరపడ్డారు. అమ్మకి ఇల్లు కట్టాలి అనుకున్నారు. ఉన్న కొద్దిపాటి భూమిని అమ్మి కడతామన్నారు. వారసత్వంగా వచ్చిన భూమి అమ్మడానికి సత్తవ్వ ఒప్పుకోలేదు. ముగ్గురు కొడుకులు కలిసి ఇల్లు కట్టాలి అనుకున్నారు. మూడో వాడి భార్య 'రేపోమాపో మీ అమ్మ చచ్చిపోయేదే.. పల్లెటూళ్లో ఇల్లు ఎందుకు? పెట్టుబడి దండగ' అంది. రెండో వాడి భార్య 'మీ అమ్మను తలొక మూడు నెలలు చూసుకుందాం. అప్పుడు ఇల్లు కట్టక్కర్లేదు' అంది. దాంతో ఆ ఆలోచన వాయిదా పడింది. ఇలా అనేక సార్లు అమ్మకి ఇల్లు కట్టాలి అనుకోవడం, అది కార్యరూపం దాల్చకపోవడం జరిగింది. సత్తవ్వను కొడుకులు పట్నం తీసుకువెళ్దామని శతవిధాల ప్రయత్నించారు. అయినా ప్రయోజనం లేకపోయింది. ఆ ఊరిని, ఆ ఇంటిని వదిలి ఉండలేక ఎక్కడికీ వెళ్లేది కాదు. చివరకు ఆ ఇంట్లోనే ప్రాణాలొదిలింది. సత్తవ్వ ఊరు వదిలి వెళ్లలేదు, కొడుకులు ఇల్లు కట్టలేదు. బతికుండగా అమ్మకు ఇల్లు కట్టలేక పోయామని కొడుకులు ఎంతో బాధపడ్డారు. నాటినుంచి చేస్తామని చెప్పిన పని చెయ్యక పోయినా, వాయిదాలు వేసిన సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతున్నారు. 'నీ వరస కూడా అలాగే ఉంది' అని నిట్టూర్చింది తల్లి. తల్లి బాధను అర్థం చేసుకున్న శంకరం వెంటనే తల్లి చెప్పిన పనులు చేయించాడు.


# మహారాజు



సింహగిరిని కేశవుడు పాలించేవాడు. ఒకరోజు వేగులు మహారాజును కలసి సిరిపల్లెలో రామయ్య అనే రైతు తన కొడుకుకు 'మహారాజు' అని పేరు పెట్టుకున్నాడని చెప్పారు. రాజు, రామయ్యను కోటకు పిలిపించి కొడుకుకు పేరు పెట్టిన విషయం గురించి అడిగాడు. అప్పుడు రామయ్య 'అవును మహారాజా! నా కొడుకుకు 'మహారాజు' అని పేరు పెట్టుకున్నాను' అన్నాడు. 'దేశానికి రాజు ఒక్కడే మహారాజు కదా? నీ కొడుకుకు 'మహారాజు' అనే పేరు పెట్టడంలో నీ ఉద్దేశం ఏమిటి' అన్నాడు రాజు. 'మహారాజా! ప్రతి ఒక్కరూ నన్ను 'ఏరా! రామయ్యా, ఓరి! రామిగా' అని పిలుస్తున్నారు. నాకు చాలా బాధగా ఉంటుంది. నా కొడుకును అలా ఎవరూ పిలవకూడదనే 'మహారాజు' అని పేరు పెట్టుకున్నాను.. అప్పుడు అరే, ఒరే, అని ఎవ్వరూ అనలేరు. ఒక వేళ అంటే, 'మీ పేరును కించపరుస్తున్నార'ని మీ వేగులు మీకు ఫిర్యాదు చేస్తారు. అప్పటి నుంచైనా మమ్మల్ని ఎవరూ కించపరచి పిలవరు' అని చెప్పాడు రామయ్య. 'సాటి మనిషిని పేరుతో పిలవడం గౌరవ సూచకం. బాగా స్నేహంగా ఉన్నవాళ్లు ఏరా! అని సంభాషించుకుంటారు కానీ దారిన పోయే ప్రతి దానయ్యా! ఒరే అనడంలో అర్థం లేదు. నీ తెలివిని మెచ్చుకుంటున్నాను. ఇక నుంచి రాజ్యంలో ఎవరూ మరొకరిని కించపరచేలా పిలుచుకోకూడదని దండోరా వేయిస్తాను. ఈ విషయాన్ని నా వరకు చేరవేసిన నీ తెలివికి ఇవిగో ఈ పది బంగారు నాణేలు' అని రామయ్యకు బహుకరించాడు మహారాజు.

# ఉపాయంతో తప్పిన అపాయం

ఓ అడవిలో కుందేలు తన నాలుగు పిల్లలతో ఓ ఇల్లు నిర్మించుకుని నివసించేది. ఓ రోజు ఆ అడవికి బాగా దూరంగా మేతకు వెళ్లింది తల్లి కుందేలు. దాని పిల్లలకు బాగా ఆకలి వేసింది. తల్లి కోసం ఇంటి తలుపులు తెరచి ఎదురు చూడసాగాయి. సాయంత్రమైంది. అయినా, తల్లి ఇంటికి చేరలేదు. పిల్లల మనసులో అలజడి మొదలైంది. చీకట్లో వాటికి నిద్ర పట్టక తల్లి కోసం వేయి కళ్లతో ఎదురు చూడసాగాయి. దూరంలో నక్కల అరుపులు వినిపించాయి. నక్కలు తమను తినివేస్తాయని భయపడ్డాయి. తలుపులు వేసుకున్నాయి. నక్క రానే వచ్చింది. ఓ కుందేలు పిల్ల బయట ఏమి జరుగుతోందో తలుపుల కన్నం లోంచి గమనించ సాగింది. నక్క నెమ్మదిగా తల్లి కుందేలు గొంతుతో 'పిల్లలూ, తలుపు తీయండి' అని అరవసాగింది. ఓ కుందేలు పిల్ల నమ్మి నిజంగా తన తల్లి వచ్చిందనే భావనతో తలుపు తెరిచింది. ఎన్నో రోజులుగా ఆహారం లేని ఆ నక్క ఒక్కసారిగా వాటిపైకి దూకింది. అవి భయంతో వణికిపోయి నలుదిక్కులా పరుగు పెట్టాయి. వాటి



వెనుకే పరిగెత్తింది నక్క. కొయ్యలతో చేసిన ఆ చెక్క ఇంటి అరుగుపైకి ఎక్కి కూర్చుంది వాటిలో పెద్ద కుందేలు పిల్ల. కిందే వున్న చిన్న కుందేలు పీక పట్టుకోబోయింది నక్క. అటకపై వున్న కుందేలుకు వెంటనే మెరుపులాంటి ఆలోచన తట్టింది. 'ఓ నక్క బావా.. నీ చెరువంత పొట్టకి ఈ చీమంత ఆహారం ఏం సరిపోతుంది? రాఆ పక్కనే ఓ నీటి గుంట వుంది. అక్కడికి ఓ పెద్ద గొర్రెల గుంపు వస్తుంది. నువ్వు కడుపు నిండా తినొచ్చు' అంది పెద్ద కుందేలు. నక్కకి నోరూరింది. 'సరే వెళ్దాం పద.. అని తొందరపెట్టింది. అప్పటికే తెల్లారుతోంది. కుందేలు వెనుకే నడిచింది నక్క. నీటి గుంట వద్దకు వెళ్లిన నక్కకు ఎదురుగా వస్తున్న ఒంటరి గొర్రె కనిపించింది. కుందేలు 'అయ్యో ఈ ఒక్క గొర్రెకే అంత ఆశపడటం దేనికి? అటు చూడు.. ఆ పక్క వంద గొర్రెలు ఉన్నాయి. ఇష్టమొచ్చినన్ని తిందువు గాని రా. ఈ నీటి గుంటను దాటుకుని వెళదాం' అంది కుందేలు. నక్క ఉత్సాహంతో ఉరకలు వేస్తూ నీటి గుంటలోకి దిగింది. కొద్ది సేపటికే అందులో వున్న మొసలి నోటికి చిక్కి గావుకేక పెట్టింది నక్క. అది అరుస్తుంటే తమ ప్రాణాలు దక్కినందుకు ఎగిరి గంతేశాయి కుందేలు పిల్లలు. కొద్దిసేపటి తరువాత వచ్చిన తల్లి కుందేలు జరిగిన సంగతి తెలుసుకొని, తన పిల్ల తెలివితో మిగతా తన సోదరులను కాపాడినందుకు 'శభాష్' అని మెచ్చుకుంది. వాటి సంబరం చూసి అక్కడే వున్న అక్కడే వున్న మనుషులు వాటి వద్దకు వచ్చారు. ఇన్నాళ్లూ తమ గొర్రె పిల్లలకు హాని కలిగిస్తున్న నక్క బెడదను కుందేలు ఉపాయంతో తప్పించినందుకు మెచ్చుకున్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ జూన్/23/2024

www.viswamvoice.com







# అవయవ దానంతో ఆయువు పోద్దాం

**ఒక లక్ష ,50, వేల 330 అగ్గిపుల్లతో అవయవాల ఫోటోలు**


**కోల్లాస్ ఆర్ట్‌తో అవయవల చిత్రాలను రూపొందించిన అక్కాచెల్లెళ్ళు**

**అవయవ దాన ప్రాధాన్యతను ప్రజల్లోకి వెళ్లాలని తలంపుతో అవయవ దానం మహాదానం**

**గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ వీరి ప్రతిభను పంపించనున్నట్లు డ్రాయింగ్ ఉపాధ్యాయులు**







**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మనిషి చనిపోయాక మనిషి తన శరీరంలోంచి 230 అవయవాలు, కణాలను దానం చేయవచ్చు. కళ్ళు, గుండె, కాలేయం, మూత్ర పిండాలు, ఊపిరితిత్తులు, క్లోమం, పెద్ద, చిన్న పేగులు, ఎముకలు, మూలుగను దానం చేయ వచ్చు. ఒక వ్యక్తి చనిపోయిన తర్వాత సగటున పది మందికి ప్రాణ ధానం చేయవచ్చు అన్న దానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సరికొత్త ఆలోచనలతో అక్క చెల్లెలు అయి నటువంటి స్వర్ణలత వైష్ణవిల్లి యొక్క కృషి కి అధికారులు సైతం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డులకు పంపించనున్నారు. మండల కేంద్రమైన రాయవరం శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మల్లిడి స్వర్ణలత, బాల సాయి వైష్ణవి లు అవయవ దాన ప్రాధాన్యతపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు వినూత్నంగా ఆలోచన చేశారు. స్వర్ణలత ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుండగా, బాల సాయి వైష్ణవి స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. రామవరం లోని డ్రాయింగ్ ఇనిస్ట్యూట్లో చిత్రలేఖనం తర్ఫీదు పొందుతున్నారు. కాగా అవయవ దాన ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని తలంపుతో అవయవ దానం.. మహాదానం పేరుతో అగ్గిపుల్లలతో అవయవాల ఫోటోలను రూపొందించారు. అనపర్తి మండలం రామవరం డ్రాయింగ్ టీచర్ మందపల్లి సత్యానందం పర్యవేక్షణలో ఈ అక్కా చెల్లెల్లు 30 రోజులు కష్టపడి ఒక లక్ష, 50వేల, 330 అగ్గిపుల్లలను ఉపయోగించి 13 అడుగుల వెడల్పు, 15 అడుగుల ఎత్తుతో అవయవ దానం ప్రాధాన్యతను తెలియజేసే చిత్రాలను రూపొందించారు. అవయవ దానానికి సంబంధించిన అవయవాలైన గుండె, ఊపిరితిత్తులు, లివర్, జీర్ణవ్యవస్థ, కళ్ళు, ఎముకలు, ప్రాంకీయాసిస్ చిత్రాలతో పాటుగా, అవయవాలు ఫెయిల్యూర్ అయిన వారి ఫోటోలు కూడా రూపొందించారు. కార్డు బోర్డుపై ఈ చిత్రాలను అగ్గిపుల్లలతో రూపొందించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కు వీరి ప్రతిభను పంపించనున్నట్లు డ్రాయింగ్ టీచర్ సత్యానందం తెలిపారు. కొల్లాస్ ఆర్ట్తో అవయవల చిత్రాలను రూపొందించిన ఈ అక్కాచెల్లెళ్ళు స్వర్ణలత, బాల సాయి వైష్ణవి, డ్రాయింగ్ టీచర్ సత్యానందం, ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు వెంకటలక్ష్మి, నాగిరెడ్డి లను రామచంద్రపురం డివైఈవో శ్రీపాద నరసింహఫణి, పాఠశాల హెచ్‌ఎం బివిఎస్ సునీత, ఎంఈఓ లు పి. రామలక్ష్మణమూర్తి, వై సూర్యనారాయణలు పలువురు అభినందించారు.



మల్లిడి శ్రీ దుర్గా స్వర్ణలత



మల్లిడి బాల సాయి వైష్ణవి

ఈతకోట గ్రామ పంచాయితీ వీధిలోని కమ్యూనిటీ హాల్ వద్ద

# యోగా దినోత్సవ వేడుకలు

**ఎస్ ఎం ఫ్ జి ఉచిత సంచార వాని ఆధ్వర్యంలో షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేత**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని పంచాయితీ వీధిలో ఉన్న కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద శుక్రవారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నిపురస్కరించుకుని ఎస్ ఎం ఫ్ జి ఉచిత సంచార వ్యాన్లో యోగాడే పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం షుగర్, బీపీ టెస్టు చేసి ఉచితంగా మందులను అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు ప్రతీ ఒక్కరు కూడా రోజు కొంత సమయాన్ని కేటాయించుకుని యోగా చేస్తే మానసిక ఒత్తిడిని దూరం చేస్తుందన్నారు. భారతీయ విశిష్ట సంపదయిన యోగాను దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వవ్యాప్తం చేశారన్నారు అందులో భాగంగానే ప్రతీ సంవత్సరం జూన్ 21 యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోడపాటి మనోహర్, సంస్థ కో ఆర్డినేటర్ రాంబాబు, సిబ్బంది,గ్రామ పెద్దలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 24 నుంచి ప్రజా సమస్యల

# పరిష్కార వేదిక మీకోసం

**స్పందన స్థానంలో మీకోసం అర్జిల స్వీకరణ జిల్లా డివిజన్ మండల కేంద్రాల్లో**

**జిల్లా, డివిజన్, మండల కేంద్రంలో అధికారులు హాజరు కావాలి : కలెక్టర్ డా కె.మాధవీలత**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** జూన్ 24 సోమవారం నుంచి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానం" ద్వారా ప్రజల నుంచి "మీకోసం" వేదిక ద్వారా అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో మార్చి నెల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం నిలుపుదల చెయ్యడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పి జి ఆర్ ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు నిర్వహిస్తున్న స్పందన స్థానంలో " మీకోసం – పి జి అర్ ఎస్ " ద్వారా ప్రజల నుంచి ప్రతి సోమవారం అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ అనేది సార్వత్రిక ఫిర్యాదుల పరిష్కార హెల్ప్‌లైన్, ఇది పౌరులు తమ సమస్యను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి తెలియజేయడానికి అనుమతిస్తుందని, పౌరులు 1902 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చునని కలెక్టరు తెలియ చేశారు. ఇందులో వ్యక్తిగత లేదా గృహ–స్థాయి ఫిర్యాదులను నమోదు చేయండి, నమోదిత ఫిర్యాదు యొక్క స్థితి గతులు తెలుసుకోవడం, ప్రభుత్వ సేవలు, పథకాల వివరాలు గురించి ఆరా తీయండి వంటి అంశాలను పోర్టల్ లో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ నందు, అదేవిధంగా డివిజన్, మునిసిపల్, మండల స్థాయి లో ఆయా ప్రధాన కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులు ప్రజలకి అందుబాటులో ఉండి ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలియ చేశారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లో కలెక్టరు, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా డివిజన్ స్థాయి లో ఆర్డీవో, మునిసిపల్ స్థాయి లో కమిషనర్లు, మండల స్థాయి సంబంధిత అధికారులు ఒకే చోట అందుబాటులో ఉండి ప్రజలు నుంచి అర్జీలు స్వీకరిస్తారని మాధవీలత తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఉదయం 10.00 నుంచి మ. 1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా రెవెన్యూ, మునిసిపల్, మండల కేంద్రంలో అర్జీలు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. ఉదయం 10 గంటల నుంచి మ. 1.00 గంట వరకు అర్జులు స్వీకరించడం జరుగుతుందని, కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉండే అధికారులకి మీ అర్జిలను అందచేయాలని పేర్కొన్నారు.

# శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో భారీ అన్న సమారాధ



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం అన్నవరం శ్రీ సత్యదేవుడు తన కలలో కనిపించి నీ వివాహ సమయంలో భోజనాలు పెట్టినట్లుగా నా కళ్యాణలో మహోత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయాలని ఆజ్ఞాపించారని, అప్పటినుండి స్వయంగా అన్నవరం దేవస్థానం నుండే అన్న ప్రసాదం తెచ్చి భక్తులకు వితరణ చేస్తున్నామని సత్య దీక్ష ప్రచారకులు నల్లమిల్లి కృష్ణబాబు అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి విలీన దేవాలయమైన కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో వేంచేసియున్న అనంతలక్ష్మి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఐదు రోజుల కళ్యాణ మహోత్సవంలో భాగంగా స్వామివారి కళ్యాణం,గ్రామోత్సవం, పుష్పోత్సవం, సదస్య మహోత్సవం మొదలగు కార్యక్రమాలు ఆలయ ఈవో కె.రామచంద్ర మోహన్, ఆలయ చైర్మన్ ఐవి రోహిత్ ఆధీనంలో కన్నులు పండుగగా జరిగినాయని ఆలయ అర్చకులు పొన్నూరు సత్యనారాయణాచార్యులు మీడియాకి తెలిపారు. ఈ సందర్భంగా సత్యదీక్ష ప్రసార కర్త నల్లమిల్లి కృష్ణబాబు,14వ వార్డు కౌన్సిలర్ మూది నారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రతి సంవత్సరం సుమారు 1000మందికి పైగా భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏలేశ్వరం నగర పంచాయతీ నాయకులు, ప్రజల సహకారంతో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాతో మాట్లాడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలివెల శ్రీనివాస్,అలమండ దుర్గాప్రసాద్,అధిక సంఖ్యలో భక్తజనులు పాల్గొన్నారు.

# బడి ఈడు చిన్నారులు బడిలోనే ఉండాలి

**బడిబయట చిన్నారులను గుర్తించేందుకు సర్వే నిర్వహించాలి**







**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** బడిఈడు చిన్నారులు బడిలోనే ఉండాలని, అది చిన్నారుల హక్కు అని నేను బడికి పోతా కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డి.రమేష్‌బాబు, సమగ్ర శిక్షా ఏఎంవో పి.రాంబాబులు తెలిపారు. ఆలమూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బడిబయట చిన్నారులను గుర్తించేందుకు ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌ఎంటీలు, పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు, సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారులు పి.షాలెంరాజు, పీవీ సుబ్బరాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రమేష్‌బాబు, రాంబాబులు మాట్లాడుతూ 6–14 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి చిన్నారి బడిలోనే ఉండాలన్నారు. బడి బయట చిన్నారులను గుర్తించేందుకు జూలై 12వ తేదీలోగా సర్వేను సీఆర్‌ఎంటీలు, పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు నిర్వహించాల్సి ఉందన్నారు. ఎంపీడీవో మేరీరోజ్, ఎంఈవోలు షాలెంరాజు, సుబ్బరాజులు మాట్లాడుతూ బడి బయట ఉన్న చిన్నారులను గుర్తించే సర్వేను సమర్థవంతంగా, సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత సీఆర్‌ఎంటీలు, పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లపైనే ఉందన్నారు. బడిఈడు చిన్నారులందరినీ గుర్తించి, తిరిగి వారిని బడిలోనే చేర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం సర్వే నిర్వహించే తీరుతెన్నులను ఆల్టర్నేటివ్ స్కూల్స్ కోఆర్డినేటర్ రమేష్‌బాబు వివరించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి నేను బడికి పోతా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ వి.నాగేశ్వరి, సీఆర్‌ఎంటీలు పెద్దిరెడ్డి శ్రీనివాసరావు, గంటి శ్రీను, అడపా వెంకటజ్యోతి, యడ్ల అపర్ణ, మేరిం కుమారి, మండలంలోని పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు, సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వైసీపీకి నయనాల రాజీనామా

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రముఖ సామాజిక సేవకుడు నయనాల కృష్ణారావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 25 సంవత్సరాలుగా సామాజిక ఉద్యమాల్లో పని చేసిన తాను ఎన్నికల ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని,కాని 25 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవలను కొనసాగించడానికి పార్టీ గుర్తింపు అవరోధంగా ఉందని,అందుకే పార్టీ రహితంగా సామాజిక సేవలు యధావిధిగా కొనసాగించడానికి తాను వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు వివరించారు. పార్టీలో చేరి మళ్ళీ రాజీనామా చేసే క్రమంలో నా శ్రేయోభిలాషులకు కాని,పార్టీవారికి కాని ఇబ్బంది కలిగిస్తే క్షమించాలని నయనాల కోరారు. ఎప్పటిమాదిరి ఇకపై తాను చేసే సామాజిక ఉద్యమాలకు,సేవలకు అందరూ సహకరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని నయనాల పేర్కొన్నారు.

పవన్ రాజకీయ ప్రయాణం

# ఒక ప్రేరణ కలిగించే పాఠం

**ప్రజలకు మంచి చేయాలనే సంకల్ప బలమే పవన్ కళ్యాణ్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చేసింది**

**జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజలకు మంచి చేయాలనే జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ సంకల్ప బలమే నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్థాయికి తీసుకువెళ్లిందని ఆ పార్టీ రాజమండ్రి నగర ఇంచార్జ్ అత్తి ( అనుశ్రీ) సత్యనారాయణ కొనియాడారు. నేడు పిఠాపురం శాసన సభ్యులుగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆయన చేసిన ప్రసంగం నేటి తరం రాజకీయ నాయకులకు దిశానిర్దేశం చేయడం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలపై మంచి వాతావరణంలో చర్చలు జరుగుతాయనే భరోసాను కల్పించాయన్నారు. లక్షలాది మంది అభిమానుల మధ్య పూల వర్షాలు కురిపించే సినీ జీవితం నుండి అట్టడుగు స్థాయి నుంచి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే ఉద్దేశంతో రాజకీయ ప్రవేశం చేసిన పవన్ కళ్యాణ్ ఊహించని ఆటుపోట్లను జీవితంలో అధిగమించారని తెలిపారు. ఆయన స్థాయికి తగని వారు చేసిన వ్యక్తిగత ఆరోపణలను, దూషణలను భరించారని గుర్తు చేశారు. ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలకు తన కష్టార్జితంతో ఆర్థికంగా అండగా నిలబడ్డారన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల కోసం భీమా పథకాన్ని ప్రవేశపెట్టి బాధ్యత చాటుకున్నారని తెలిపారు. కచ్చితంగా భవిష్యత్తు రాజకీయాలపై పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేసి భావితరాలకు ప్రేరణగా నిలిచే రాజకీయాలను చేస్తారని అనుశ్రీ ఆశాభావం వ్యక్తం చేశారు.

రాజమండ్రి

# కంబాలచెరువు నుంచి దుర్గంధం

**తక్షణమే ఈ దుస్థితి నుంచి ప్రజలను కాపాడాలి**

**మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం ఇవ్వడానికి ఫోన్ చేస్తే కనీస స్పందన కరువు : టి.అరుణ్ సిపిఎం జిల్లా కార్యదర్శి**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం నగరం మధ్యలో ఉన్న కంబాల చెరువులో చేపలు చనిపోయి 4 రోజులుగా దుర్గంధం వస్తుంటే వాటిని తొలగించకుండా ఉన్న మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం సరికాదు అని సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. స్థానిక శ్యామల సెంటర్ నందు గల సిపిఎం కార్యాలయంలో నేడు సమావేశంలొ అరుణ్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరంలో ప్రజలవద్ద నుండి వసూలు చేసిన పన్నుల నుండి వచ్చిన 9.2 కోట్ల సొమ్ముతో కంబాల చెరువును అభివృద్ధి పరిచిన అధికారులు ఆ పార్కును సక్రమంగా నిర్వహించక పోవడన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉండవలసిన పార్కుకు నిర్వహణ కోసం ప్రవేశ రుసుము వసూలు చేస్తుకూడా సక్రమంగా నిర్వహించకపోవడం అధికారుల బాధ్యతా రహిత్యం అన్నారు. సమస్యను నేరుగా మున్సిపల్ కమిషనర్ కు సమాచారం ఇవ్వడానికి ఫోన్ చేస్తే కనీస స్పందన లేదని, పత్రికలలో వచ్చిన తరువాత కూడా చర్యలు లేకపోవడం దారుణమని అన్నారు. పార్కులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, పరిసరాలు శుభ్రత పాటించాలని కోరారు. వర్షాలు వచ్చే సమయంలో మరింత జాగ్రత్తలు పాటించాలని గతంలో ఆల్కట్ గార్డెన్ ప్రాంతంలో డేరియా వచ్చి ముగ్గురు ప్రాణం కోల్పోయారని గుర్తుశారు. తక్షణమే మంచిరు, డ్రైనేజిలు, పారిశుద్యం పై శ్రద్ద పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాజమహేంద్రవరం నగర కార్యదర్శి బి.పవన్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్.ఎస్. మూర్తి, పి.వెంకటేశ్వరావులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి త్రవ్వకాలపై కొరడా జూలిపించిన రెవెన్యూ అధికారులు





**ఏలేశ్వరం , విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామ శివారు కొండ తిమ్మాపురం గ్రామం లో భూరుగు సోమయమ్మ కీ చెందిన సర్వేనెంబర్ 170/4 లో ఉన్న ఒక ఎకరం 8 సెంట్లు కొండ పోడు భూమి లో ఉన్న యర్రమట్టి ని అక్రమంగా త్రవ్వున్నట్లు వచ్చిన సమాచారం మేరకు లింగంపర్తి గ్రామానికి చెందిన వీఆర్వోలు ఎం. సిద్ధార్థ ఈ.భారతీలు శుక్రవారం సాయంత్రం దాడి చేసి ఒక జెసిబి ని మరో మట్టి ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. చర్వాని ద్వారా అందిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారులయిన వీ.ఆర్వో.లు ఈ దాడులు చేశారు. ఏలేశ్వరం తాసిల్దార్ వై. రంగారావు ఆదేశాల మేరకు చెక్క సతీష్ తండ్రి చెక్కా రాజు కి చెందిన జెసిబి ని అలాగే ఒక ట్రాక్టర్నుఈ దాడి లో స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమ మట్టి త్రవ్వకాలపై ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన అధికారులు తీరును పలువురు ప్రశంసించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి జెసిబి ను ట్రాక్టర్ ని ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ కీ తరలిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. బూరుగు సోమాయమ్మ కి చెందిన పొలంలోని మట్టిని అక్రమంగా జెసిబి సహాయం తో వేసి ట్రాక్టర్లతో తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఈ కేసు నమోదు చేశామని రెవెన్యూ అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఏ మేరకు మట్టిని త్రవ్వరు అంచనా వేసేందుకు మైన్స్ శాఖాధికారులకు తెలియపరుస్తున్నట్లు రెవెన్యూ అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. చెక్క రాజుకు చెందిన జెసిపి సహాయంతో ఏలేశ్వరం తిరుమాలి లింగంపర్తి బద్రవరం గ్రామాలలో మట్టి ఇసుక అక్రమంగా తవ్వి తరలించడం గత కొన్నేళ్లుగా అతనికి ఆనవాయితీగా వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇతగాడు రాజకీయ పైరావీలతో తన వ్యాపారాన్ని మూడుపువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తూ అవసరమైతే అధికారులను రాజకీయ నాయకుల పేరు చెప్పి భయభ్రాంతులకు గురి చేయడం మట్టి ఇసుక అక్రమ రమాణాలు చేసుకుంటూ తన అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించడం జరుగుతుందని లింగంపర్తి తిరుమాలి ఏలేశ్వరం చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. మట్టి దందా ఇసుక దందా చేయడంలో ఈయనకిఈయనే ఇనే సాటి, ఘనపాటి.

### అనంతబాబు అవినీతిపై

# విచారణ జరపాలి

**నిబంధనలకు విరుద్ధంగా డిసిసిబి చైర్మన్ పదవి .. అర్హత లేనివారికి సొసైటీ అధ్యక్ష స్థానం కట్టబెట్టారు**

**బినామీ పేర్లపై కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము స్వాహా... ఆరోపించిన వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనంత ఉదయ్ భాస్కర్ ను అప్పట్లో తూర్పుగోదావరి జిల్లా డిసిసిబి చైర్మన్ గా ఎటువంటి ఎన్నికలు జరపకుండా నామినేట్ చేసిందని, ఈ పదవి దొడ్డిదారిన, నిబంధనలకు విరుద్ధంగా అనంతబాబు చేపట్టారని ఎటపాక వైఎస్ ఎంపిపి దొంతు మంగేశ్వరరావు ఒక ప్రకటనలో ఆరోపించారు. డిసిసిబి చైర్మన్ గా ఎన్నికైన తరువాత అనంతబాబుకు పూర్తిగా అనుకూలమైన, అర్హులు కాని వారిని, కనీసం సెంటు పట్టా భూమి లేని వారిని, సహకార చట్టానికి విరుద్ధంగా మండల సొసైటీ మండల సహకార సంఘం అధ్యక్షులుగా నామినేట్ చేశారని విమర్శించారు. ఆ సమయంలో మండల సొసైటీకి నామినేట్ చేసిన అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ అనంతబాబు సొసైటీలలో కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఎరువులు విత్తనాలతో పాటు ధాన్యం కొనుగోలు విషయంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. రుణాలు పొందిన రైతులు వాస్తవంగా భూమిలేని నిరుపేదలని, అనంతబాబే బినామీ పేర్లతో కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని తీసుకుని దోచుకున్నారని విమర్శించారు. అంతేకాకుండా ధాన్యం నిల్వలు చేసేందుకు గోడౌన్ల నిర్మాణం చేపట్టారని , కానీ ఆయా నిర్మాణాలు పూర్తిగా నాసిరకంగా చేపట్టారని, అవి కూడా ఇంకా పూర్తి కాలేదన్నారు. కానీ నిర్మాణాలు పూర్తవకుండానే బిల్లులు మాత్రం కాజేశారని పేర్కొన్నారు. కనీసం రెవెన్యూ శాఖ అధికారుల నుండి కానీ, ప్రైవేట్ వ్యక్తుల స్థలాల్లో కానీ చేపట్టిన గోడౌన్ల నిర్మాణాలకు ' నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ' కూడా తీసుకోలేదంటే అనంతబాబు ఏ విధంగా నిబంధనలు అతిక్రమించారో ఇట్టే అర్థం చేసుకోవచ్చని అన్నారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత వైసిపి హయాంలో డిసిసిబి చైర్మన్ గా అనంతబాబు చేసిన అవినీతిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని , అలాగే నాడు నియమించిన మండల సహకార సంఘం కమిటీలపై కూడా విచారణ చేసి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేసి చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం నామినేట్ చేసిన జిల్లా , మండల కమిటీలే కొనసాగుతున్నాయని, అట్టి కమిటీలను రద్దు చేసి ఆయా స్థానాల్లో పర్సన్ ఇంచార్జీలను నియమించాలని కోరారు. త్వరలో రంపచోవడరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో సహకార శాఖ మంత్రిని , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి అనంతబాబు అవినీతిపై ఫిర్యాదు చేయనున్నట్లు దొంతు మంగేశ్వరరావు స్పష్టం చేశారు.

### ఎన్నికల విధుల్లో పాల్గొన్న వీడియో గ్రాఫర్లకు పెండింగ్లో ఉన్న

# బకాయిలు వెంటనే చెల్లించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొన్న వీడియో గ్రాఫర్లకు పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నాడు పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో సుమారు 240 మంది 58 రోజులు పాటు తీవ్ర స్థాయిలో శ్రమించి ఎన్నికల విధుల్లో పాల్గొన్న వీడియో గ్రాఫర్లకు ఇప్పటివరకు కేవలం 30 శాతం మాత్రమే ఇచ్చి మిగిలింది బకాయి పెట్టడం సరైనది కాదని అన్నారు. పెద్ద మొత్తంలో వారికి బకాయిలు పెండింగ్లో పెడితే అంతంత మాత్రంగా ఉన్న వీడియో గ్రాఫర్ల పరిస్థితి మరి దైనియంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్లో ఉన్న 1.53 కోట్లు బాకీయిలను సకాలంలో విడుదల చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి తగుచర్యలు తీసుకోవాలని కోరారు.

### గురుకులాల 6-9 తరగతుల్లోకి

# 25లోగా దరఖాస్తు చేసుకోండి

**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ సాంఘీక సంక్షేమశాఖ గురుకుల విద్యాల యాల సంస్థ నిర్వహణా సారథ్యంలోని తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్.అంబేడ్కర్ కోన సీమ జిల్లాల్లోని గురుకుల విద్యాలయాల్లో 6 నుంచి 9 తరగతుల్లో ఇప్పటికే మిగిలి ఉన్న ఖాళీ లను నింపేందుకు ఆసక్తిగల విద్యార్థినీ, విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ మేరకు ఆ సంస్థ కాకినాడ జిల్లా సమన్వయకర్త జి.వెంకట రావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్. అంబేడ్కర్ కోన సీమ జిల్లాల్లో 6 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు మిగిలి వున్న ఖాళీలను భర్తీ చేయుటకు ఈ నెల నెల 25 వరకు దరఖాస్తులు సంబందిత గురుకుల విద్యాలయాల్లో స్వీకరిస్తారు అన్నారు. ప్రవేశ పరీక్ష జూన్ నెల 27 న సంబందిత పాఠ శాలల్లో నిర్వహిస్తారు అన్నారు. విద్యార్థులు ఏ పాఠ శాలను అయితే కోరుకుంటారో ఆ పాఠశాలకు వెళ్లి ధరకాస్తు చేసుకొని ఆపై ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని సూచించారు. ఆయా పాఠశాలల్లోని మిగుల ఖాళీల వివరాలను తెలుసు కునేందుకు కాకినాడ కల్లెక్టరేట్ కాంప్లెక్స్ ఆవరణలోని వికాస కార్యాల యం పైఅంతస్తులోను, విద్యార్థుల సమీపంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సి పాల్నును నేరుగా సంప్రదించాలని జిల్లా సమన్వ యకర్త జి.వెంకటరావు ఆ ప్రకటనలో తెలిపారు.

### ఆర్ట్స్ కళాశాలలో ఖాళీగా ఉన్న

# అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి

**ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు వై. భాస్కర్ డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆర్ట్స్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి అని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు వై. భాస్కర్ డిమాండ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లాలోని చారిత్రక కళాశాల అయిన ఆర్ట్స్ కళాశాలలో కొన్ని సంవత్సరాలు నుంచి రెగ్యులర్ అధ్యాపక పోస్టులను భర్తీ చేయట్లేదు దీంతో అతిథి అధ్యాపకులపైనే ఆధారపడాల్సి వస్తుంది అని భాస్కర్ అన్నరు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య దూరమవుతుంది అని ఈ ఆర్ట్స్ కళాశాలలో మొత్తం 36 రెగ్యులర్ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అతిథి అధ్యాపకులను పెట్టి తరగతులు నడుపుతున్నారని అన్నారు. అయితే అర్హులైన అతిది అద్యాపకులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్ట్స్ కళాశాలలో కొత్త గ్రూపులు కూడా వచ్చాయి. అలాగే డిగ్రీలో వచ్చిన హానర్స్ విధానం వల్ల ఒక మేజర్ రెండు మైనర్ సబ్జెక్టుల కింద 4 సంవత్సరాల డిగ్రీ విధానాన్ని, ఇంటర్న్షిప్ లాంటి కొత్త కొత్త విధానాలు తీసుకురావటం వలన విద్యార్థులు ఎక్కువ సమయాన్ని మరియు అదనపు ఖర్చు పెట్టాల్సి వస్తుంది అని అన్నారు. సెల్ఫ్ ఫైనాన్సెడ్ కోర్సులు తీసుకురావడం వలన డిగ్రీ చదువుపై విద్యార్థులకు విద్య భారంగా మారింది అని అన్నారు. ఈ మేజర్, మైనర్ సబ్జెక్ట్ విధానంలో ఒకొక్క సబ్జెక్టు కు ముగ్గురు లేదా ఇద్దరు అధ్యాపకులు ఉండాల్సిన అవసరం ఉంది కానీ తక్కువ మందితో నడపడం వల్ల విద్యార్థులు సబ్జెక్ట్ కి దూరం అవుతున్నారని, నాణ్యమైన విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రెగ్యులర్ పోస్టులను భర్తీ చేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అధ్యాపకుల్లో అర్హులైనటువంటి వారిని రెగ్యులర్ చేయాలని, ప్రతి సబ్జెక్ట్ కి 3 అధ్యాపకులను నియమించాలని కోరారు. శనివారం ఆర్ట్స్ కళాశాల పర్యటించి విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ బృందం పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ బృందంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.రాంబాబు, సురేష్, నాగు, ముషేరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి నాణ్యతలో రాజీ వద్దు

**ఎంపిడిఓ కృష్ణ మోహన్**





**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** శనివారం ఉదయం త్రాగునీటి నాణ్యత, వర్షా కాల వ్యాధుల నివారణ పై పంచాయతీ కార్యదర్శులు, ఏ ఎన్ ఎం లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో కూడా వాటర్ స్కీమ్స్ ద్వారా సరఫరా చేస్తున్న త్రాగునీటి నాణ్యతలో రాజీ పడకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయాలని ఆదేశించారు . ముఖ్యంగా ట్యాంక్ లు వద్ద , పైప్ లైన్లు, కుళాయిలు వద్ద పరిశుభ్రత ఉండాలని, క్లోరినేషన్, ఫిల్టర్ బెడ్స్ నిర్వహణ పై శ్రద్ధ వహించాలని గ్రామీణ నీటి సరఫరా సహాయ ఇంజనీర్ స్వామి కు సూచించారు. ఏ ఎన్ ఎం లు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా ప్రజల్లో వ్యక్తి గత పరిశు భ్రత, ఆహారపు అలవాట్లు వంటి వాటి పై అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ లకు సూచించారు. స్కూల్స్ లో పిల్లలకు సరఫరా అయ్యే త్రాగునీరు నాణ్యత కిట్స్ ద్వారా పరీక్ష చేయించాలని మండల విద్యా శాఖాధికారి కిరణ్ బాబుకు సూచించారు. పంచాయతీలలో తరచూ త్రాగునీటి పరీక్షలు చేయాలని ఈఓ ఆర్డీ కి సూచించారు. అనంతరం ఎంపిడిఓ ఈఓఆర్డి ,గ్రామీణ నీటి సరఫరా సహాయ ఇంజనీర్ ఒక బృందంగా కొమరగిరి పట్నం, ఎస్ పల్లి పాలెం, సామంత కు, బో డ స కుర్రు గ్రామాల్లో పర్యటించి త్రాగునీరు సరఫరా చేసే స్కీమ్స్ వద్ద వాస్తవ పరిస్థితులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, గ్రామీణ నీటి సరఫరా సహాయ ఇంజనీర్ స్వామి, డా. స్పందన, డా. బాల సుబ్రహ్మణ్యం , ఈఓ ఆర్డీ సత్యనారయణ పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





### ఎమ్మెల్యే నానాజీకు

# బీసీ నాయకులు అభినందనలు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజధాని అమరావతి అసెంబ్లీలో పంతం నానాజీ కాకినాడ గ్రామీణ శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా కాకినాడ రూరల్ సూర్యారావుపేట గ్రామానికి చెందిన జనసేన బీసీ నాయకులు శెట్టి బాబురావు ఆధ్వర్యంలో నానాజీని విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చంతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసైనికుడు శెట్టి బాబురావు మాట్లాడుతూ జనసేన పార్టీకి మా సూర్యారావుపేట సాగర తీర గ్రామంలో అధిక మొత్తంలో బీసీలు మత్స్యకారులు 1750 మెజారిటీ ఇచ్చి నానాజీకి అఖండ మెజారిటీ ఇవ్వడం జరిగిందని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో నానాజీ అభివృద్ధి చేస్తారని మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు అన్యం విశ్వేశ్వరరావు, శెట్టి రాము, కోమలి గణేష్, యల్లబోయిన సూరిబాబు, దూడ సురేష్, గంటా రాజేష్, బొమ్మిడి శ్రీను, కోనాడ లాజరు, గుత్రాల రాము, చింతకాయల వంశీ, కోనాడ ఎలేష్, యల్లబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు

# క్రీడాకారులు సిద్ధమవ్వాలి

**పవర్ లిఫ్టింగ్ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి**



**భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :** ఖమ్మం పట్టణంలో జులై 6, 7 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు క్రీడాకారులు సిద్ధమవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం పవర్ లిఫ్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలోని క్రీడాకారులకు, అన్ని జిమ్ సెంటర్ల జిమ్ కోచ్‌లకు, ఓనర్లకు తెలియజేయడం జరిగిందన్నారు. కావున జిల్లాలోని అన్ని జిమ్ములకు సంబంధించిన కోచ్ లు వారి వద్ద శిక్షణ పొందిన క్రీడాకారుల, పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనే వారి వివరాలను, జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డికి ఈనెల 26వ తారీకు లోపు తెలియజేయాలన్నారు. క్రీడాకారులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే 9966588688 ఈ నెంబర్లో సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా జివి రామిరెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఉంచటమే కాకుండా, ప్రభుత్వాలు విద్యా, ఉద్యోగాలలో క్రీడలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేస్తున్న సంగతి తెలిసిందేనని అన్నారు, కావున చదువుకునే క్రీడాకారులు స్పోర్ట్స్ కోటలో ఇచ్చిన రిజర్వేషన్లను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

### చినకొండేపూడిలో

# ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చినకొండేపూడి ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిషన్ ప్రోగ్రాం జరిగింది. మంచానికి పరిమితమైన రోగులకు పేదవారికి మెరుగైన వైద్యం అందించాలన్నదే వుద్దేశ్యం అని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పి హెచ్ సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు తెలిపారు. 14 రకాల పరీక్షలు, 67 రకాల ఔషధాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు .పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎం రాజు, ఎం ఎల్ హెచ్ పి దుర్గ, హెచ్ ఎస్ సుధాకర్,ఏఎన్ఎం వైశాలి, ఆశాలు వెంకటలక్ష్మి సంధ్య, రాణి పాల్గొన్నారు.

### స్వేచ్ఛాయుతంగా సార్వత్రిక ఎన్నికలకు సహకరించిన

# అధికారులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు




**అమలాపురం టౌన్ విశ్వంవాయిస్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా జరిగేందుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రత్యేకంగా అభినందించారు. కలెక్టరేట్లో శుక్రవారం ఎన్నికల నిర్వహణకు సంబంధించి రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బందితో కలెక్టర్ అధ్యక్షతన సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో మౌలిక వసతులు తక్కువగా ఉండి సిబ్బంది కొరత ఉన్నప్పటికీ వాటన్నింటినీ అధిగ మించి ఎన్నికల క్రతువును విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలు, సవాళ్ల, వాటిని అధిగమించడానికి తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. రేయింబవళ్లు కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందిం చారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆర్వోలుగా, ఏఆర్వో లుగా విధులు నిర్వహించడంతో పాటు వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులను కలెక్టర్ శుక్లా, ఎస్పీ శ్రీధర్ సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ జయ్, డీఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, అదనపు ఎస్పీ ఎస్.ఖాదర్బాషా, ఏఆర్ డీఎస్పీ విజయసారధి, పంచాయతీరాజ్ ఎస్ఈ కె.చంటిబాబులను సత్కరించారు.

# పల్లంరాజును అభినందించిన ఎమ్మెల్యే గిడ్డి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

తన విజయం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములే నని పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్య నారాయణ అన్నారు. మంత్రి సుభాష్ ను ఆయన ఛాంబర్ లో అభినందించిన అనంతరం తెలుగుదేశం యువనాయకులు గంధం పల్లంరాజుకు దుస్సాలువ కప్పి తన విజయానికి కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు.

# సీఆర్సీ యోగా మిత్రమండలి ఆధ్వర్యంలో యోగ వేడుకలు



**రావులపాలెం, విశ్వంవాయిస్ :** సీఆర్సీ యోగా మిత్రమండలి వారు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగినవి శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం యోగా గురువు ఆయుర్వేదం ఫిజియోథెరపీ డాక్టర్ యోగా శ్రీనివాస్ పాల్గొని యోగా సభ్యులు చే యోగాసనాలు సూర్య నమస్కారాలు ప్రాణయమాలు సాధన చేయించారు ఈ కార్యక్రమంలో పలువురు యోగా గురువులు యోగా సేవకులు పాల్గొని యోగా యొక్క గొప్పతనాన్ని విశిష్టతను సభ్యులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి ఆర్ సి యోగా డైరెక్టర్ మోటూరి ప్రకాష్ రావు కర్రీ సత్తిరెడ్డి మన్యం వర్ధన్ రావు మారిశెట్టి సత్యనారాయణ విల్ల రాము గునిశెట్టి నాగేంద్ర పసుపులేటి రాధాకృష్ణ పిట్ట నాగేశ్వరరావు సిద్ది రెడ్డి శీను గుత్రాల వెంకటేశ్వరావు కర్రీ భద్రారెడ్డి పాల్గొన్నారు. యోగా గురువులకు యోగా సేవకులకు సన్మానం జరిగింది.

### గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫర్ వుమెన్

# డి. పార్మసి కోర్సుకు 44సీట్లు కలవు

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ మహిళా సాకేంతిక కళాశాల (జి.పి.టి) కాకినాడ నందు డి. ఫార్మసీ రెండు సంవత్సరాల కోర్సులో చేరుటకు గానూ డిపార్టుమెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు నోటిఫికేషన్ ఇచ్చియున్నారు. ధర ఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీని ది.వి. 27-06-2024 వరకు పొడిగించారని కళాశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ టి.వి. రాజ శేఖర్ గారు తెలియచేసారు. ఈ కళాశాల యందు డి. ఫార్మసీ కోర్సుకు 44 సీట్లు కలవు. విద్యానంతరం తక్షణ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలియచేసారు.

**కోర్సు వ్యవధి :** రెండు సంవత్సరములు, అనంతరం మూడు నెలల ప్రభుత్వ హాస్పిటల్లో శిక్షణ ఉంటుంది.


**విద్యార్హత :** ఇంటర్మీడియట్ బై.పి.సి / ఎం .పి .సి, స్టేట్ , సిబిస్ఇ, ఐ.సి.స్.ఇ, ఓపెన్ ఇంటర్ ఉత్తీర్ణత. https://apsbtet.ap.gov.in (లేదా) https://apsbtet.in/pharmacy వెబ్ సైట్లో నేరుగా జూన్ 27 వ తేదీలోగా ధర ఖాస్తు చేసుకోవాలి. డెస్క్టాప్ / లాప్టాప్ లేదా ఏదయినా నెట్ సెంటర్ ద్వారా ఆన్లైన్లో రు. 400 చెల్లించి ధర ఖాస్తు చేసుకోవాలి.

ధర ఖాస్తు చేయుటకు ఈ ధృవ పత్రములు తెచ్చుకోవాలి. ఇంటర్మీడియట్ మార్కుల ధృవ పత్రం అభ్యర్థి ఫోటో పదవ తరగతి మార్కుల జాబితా 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్స్ బిసి /ఎస్సీ /ఎస్టీ సంబంధిత ఏం ఆర్ ఓ నుండి కుల ధృవీకరణ పత్రం ఓ సి పేద విద్యార్థులకు ఈ డబ్ల్యూ బ్ల్యూ సర్టిఫికెట్ (2023-24) ఆదాయ ధృవ పత్రం, వికలాంగులు / ఈ క్స సర్వీస్ మాన్ / గేమ్స్ , స్పోర్ట్స్ /ఎన్ సీసీ సర్టిఫికెట్స్‌పై ధృవ పత్రములును స్కానింగ్ చేసి ధర ఖాస్తు చేయాలి. మనుగడలో ఉన్న ఫోన్ నెంబర్ మరియు మెయిల్ ఐడి లను దరఖాస్తులో పూర్తి చేయాలి. (జి.పి.టి) ప్రభుత్వ మహిళా సాకేంతిక కళాశాలలో విద్య నభ్యసించుటకు ప్రభుత్వ ఫీజు రు. 4700/- కానీ పేద, అల్ప ఆదాయ వర్గము విద్యార్థులకు ఫీజు రాయితీ ఉంది. అర్హులైయినా విద్యార్థులకు ఉపకారవేతనము కలదు. హాస్టలు సదుపాయం కలదు.

**ఉద్యోగ అవకాశములు :** ప్రభుత్వ / రైల్వే / పరిశ్రమలు / కమ్యూనిటీ హాస్పిటల్ లో ఫార్మసిస్ట్ గానూ, మెడికల్ ప్రమోటర్స్ గాను, మందుల తయారీ చేయు ఫార్మాస్యూటికల్ కంపెనీలలో సూపర్ వైజర్లు , టెక్నీషియన్ లుగాను ఉద్యోగం చేయుదురు. ఆర్థిక స్థోమత కలవారు స్వయంగా ఓషధ దుకాణం / మందుల షాపు పెట్టుకుని జీవనోపాధి పొందుచున్నారు.

**ఉన్నత విద్యావకాసం:** డి. ఫార్మసీ కోర్సు పూర్తి అయిన తర్వాత బి. ఫార్మసీ ద్వితీయ సంవత్సరం లోకి ప్రవేశం కలదు. కావున అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని 27-06-2024 సాయంత్రం 5:00 గం ల లోపు మీ దరఖాస్తును ఆన్లైన్ పెట్టుకోవలసినదిగా తెలియపరచుచున్నారు. వివరములకు 9177237375, 9951287148 కు సంప్రదించవలెను.

# సరికొత్త ఢిల్లీ



దేశ రాజధాని ఢిల్లీ సరికొత్త రూపు సంతరించుకోనున్నది. నేటి అవసరాలకు అనుగుణంగా సెంట్రల్ విస్టాను (రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియాగేట్ వరకు) ఆధునీకరించేందుకు కేంద్రం బృహత్తర ప్రణాళికను రూపొందించింది. రూ.12 వేల కోట్లతో 2024నాటికి దీన్ని అభివృద్ధిచేయనున్నారు. ప్రస్తుత పార్లమెంట్ భవనానికి ఆనుకుని త్రికోణాక ృతిలో కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మిస్తారు. 75వ స్వాతంత్ర్య వేడుకల నాటికి దీన్ని పూర్తిచే యాలని ప్రభుత్వం సంకల్పించింది.

దేశ రాజధాని ఢిల్లీ సరికొత్త రూపు సంతరించుకోనుంది. సుమారు రూ.12,000 కోట్ల వ్యయంతో సెంట్రల్ విస్టాను (రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియా గేట్ వరకు) ఆధునికీకరించేందుకు మోదీ సర్కారు బృహత్తర ప్రణాళికను సిద్ధం చేసింది. 2024 ఆగస్టు నాటికి ఆధునికీకరణను పూర్తి చేయా లని లక్ష్యంగా నిర్దేశించుకున్నది. అలాగే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా నూతన పార్లమెంట్, కేంద్ర సచివాలయ (సెంట్రల్ సెక్రటేరియట్) భవనాలను నిర్మించనున్నది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న భవనాలు సుమారు వందేండ్లకు పైబడినవి కావడం, నేటి అవసరాలకు తగ్గట్లుగా లేకపోవడంతో కేంద్రం ఈ ప్రాంతాన్ని ఆధునికీకరించాలని నిర్ణయించింది. గుజరాత్‌కు చెందిన 'హెచ్‌సీపీ డిజైన్, ప్లానింగ్, మేనేజ్‌మెంట్' సంస్థ ఈ ప్రాజెక్టును దక్కించుకున్నది. వచ్చే ఏప్రిల్ నాటికి ముసాయిదా ప్రణాళికను సిద్ధం చేయనున్నది. 1931లో దేశ రాజధాని కలకత్తా నుంచి ఢిల్లీకి మారినప్పుడు నాటి బ్రిటిష్ ఆర్కిటెక్ట్ సర్ ఎడ్విన్ ల్యుటియెన్స్, మరో ఆర్కిటెక్ట్ బేకర్‌తో కలిసి రాజధాని భవనాలకు రూపకల్పన చేశారు. పాశ్చాత్య నిర్మాణ శైలికి భారతీయతను జోడించి వీటిని నిర్మించారు. ఇక ఇప్పుడు ప్రముఖ ఆర్కిటెక్ట్ బిమల్ పటేల్.. సెంట్రల్ విస్టా పునరుద్ధరణ ప్రాజెక్టును తలకెత్తుకున్నారు. గతేడాది ఆయనకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేసింది.

**ఆధునీకరణ ఇలా..**

ప్రధానమంత్రి కార్యాలయంతోపాటు, రక్షణ, ఆర్థిక, హెూం శాఖల కార్యాలయాలున్న నార్త్, సౌత్ బ్లాకులను మ్యూజియంలుగా మార్చనున్నారు. శాస్త్రిభవన్, ఉద్యోగ్‌భవన్, నిర్మాణ్ భవన్, క్రిషి భవన్‌ల స్థానంలో అన్ని శాఖలను ఒకేచోటకు చేర్చుతూ కేంద్ర సచివాలయాన్ని నిర్మించను న్నారు. నూతన నిర్మాణాలు ఇండియా గేట్ కంటే తక్కువ ఎత్తులో ఉండనున్నాయి. జాతీయ మ్యూజియాన్ని పాత సచివాలయానికి తరలించనున్నారు. రాష్ట్రపతి భవన్ అలాగే కొనసాగనుంది. ప్రధాని నివాసాన్ని సౌత్ బ్లాక్‌కు దక్షిణంగా, ఉపరాష్ట్రపతి నివాసాన్ని నార్త్ బ్లాక్ ఉత్తరంగా నిర్మించనున్నారు. అప్పట్లో ఢిల్లీ భూకంప ప్రభావ తీవ్రత తక్కువగా ఉన్న జోన్-2లో ఉండగా, నేడు భూకంప తీవ్రత ఎక్కువగా ఉన్న జోన్-4కు చేరింది. ఈ నేపథ్యంలో భూకంపాలను తట్టుకునేలా నూతన భవనాలను నిర్మించనున్నారు.

**2024నాటికి కేంద్ర సచివాలయం..**

ప్రభుత్వ శాఖల మధ్య మరింత సమన్వయాన్ని ఏర్పరిచేందుకు కేంద్ర సచివాలయం ద్వారా అన్నింటినీ ఒకేచోటకు తీసుకురానున్నారు. సుమారు 70 వేల మంది ఉద్యోగులు పనిచేసే విధంగా సెంట్రల్ విస్టాకు ఇరువైపులా పది భారీ భవనాలను (ఒక్కోటి ఎనిమిది అంతస్తులు) నిర్మించనున్నారు. 2024నాటికి ఇది అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం వివిధ కార్యాలయాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. వీటిని సొంత భవనాల్లోకి తరలించడం ద్వారా ఏటా రూ.వెయ్యి కోట్ల వరకు ఆదా అవుతుందని అంచనా. ప్రధాని మోదీ గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో ప్రభుత్వ శాఖలన్నీ ఒకేచోట ఉండేలా 2011లో గాంధీనగర్‌లో సెంట్రల్ సెక్రటేరియట్‌ను నిర్మించారు. దీనిని కూడా బిమల్ పటేల్‌కు చెందిన హెచ్‌సీపీ డిజైన్ సంస్థే నిర్మించినది.

**త్రికోణాకృతిలో పార్లమెంట్**

2022లో దేశం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే సమయానికి కొత్త పార్లమెంట్‌ను నిర్మించాలని మోదీ ప్రభుత్వం సంకల్పించింది. ప్రస్తుత పార్లమెంట్ భవనం పెరిగిన అవసరాలకు తగ్గట్లు లేకపోవడంతో నూతన భవనాన్ని నిర్మించాలని నిర్ణయించింది. ప్రస్తుత పార్లమెంట్ భవనం పక్కనే త్రికోణాక ృతిలో కొత్త భవనాన్ని నిర్మించనున్నారు. లోక్‌సభలో 900 మంది, రాజ్యసభలో 450 మంది కూర్చొనేలా దీన్ని తీర్చిదిద్దనున్నారు. లోక్‌సభనే ఉభయ సభల సమావేశాలకు కూడా ఉపయోగించనున్నారు. నూతన భవనంలో ఎంపీలం దరికీ కార్యాలయాలు ఉండనున్నాయి. ఇప్పుడున్న భవనాలు 1911-1927 మధ్య నిర్మించినవి. 1947లో అవి మన అధీనంలోకి వచ్చాయి. అయితే అవన్నీ 100 ఏండ్లకు పైబడినవి. అవి ఇప్పుడు బలంగా లేవు. కొన్ని భవనాలు ఢిల్లీ భూకంప ప్రభావ తీవ్రతను తట్టుకునే విధంగా లేవు.

## జాతీయం- అంతర్జాతీయం

# ఈయూ- బ్రిటన్ మధ్య వాణిజ్య ఒప్పందం



యూరోపియన్ యూనియన్, బ్రిటన్ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల ఈయూ నుంచి బ్రిటన్ వైదొలగిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ మంగళవారం మాట్లాడారు. స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందానికి తాము సిద్ధంగా ఉన్నామని ఓ పక్క చెబుతూనే మరోపక్క సమాఖ్య నిబంధనలను అమలు చేయాలనే ఆలోచన లేదని చెప్పారు. దీనిపై స్పందించిన ఈయూ తమకు ప్రయోజనం లేని ఒప్పందం కంటే పొత్తు లేకుండా ఉండటమే మేలని తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో రానున్న కాలంలో ఈయూ- యూకే మధ్య సంబంధాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. బ్రెగ్జిట్ నిబంధనల ప్రకారం మరో 11 నెలల్లో బ్రిటన్ ఈయూతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవాల్సి ఉంది. అయితే కీలక అంశాలపై ఏకాభి ప్రాయానికి రావాల్సిన సందర్భంలో ఎలాంటి ఒప్పందాలు లేకుండానే ఇరు ప్రాంతాలు విడిపోయే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. ఈయూను వీడిన మూడు రోజుల అనంతరం జాన్సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈయూతో వాణిజ్య ఒప్పందాన్ని చేయాల్సిన అవసరం తమకు లేదని వ్యాఖ్యానించారు.

**కెనడా మోడల్ వైపు బ్రిటన్ మొగ్గు**

వస్తు, సేవలపై ఎలాంటి సుంకాలు విధించని కెనడా తరహా వాణిజ్య ఒప్పందాన్ని ఈయూతో కుదుర్చు కోవాలని బ్రిటన్ యోచిస్తున్నది. మిగతా దేశాలతో వాణిజ్య ఒప్పందాలకు అనువుగా ఉండడం కోసమే ఈయూతో ఈ విధానాన్ని అవలంబించనున్నట్టు తెలిపింది. ఒకవేళ ఈ విధానం సాధ్యం కాకపోతే సుంకాలు అధికంగా ఉండే ఆస్ట్రేలియా తరహా విధానాన్ని అవలంబిస్తామని హెచ్చరిస్తోంది. అయితే పర్యావరణం, కార్మిక హక్కులు, ఆరోగ్యం, రక్షణ ప్రమాణాలు వంటి తమ నిబంధనలకు బ్రిటన్ అంగీకరిస్తేనే ఒప్పందం సాధ్యమవుతుందని ఈయూ వాదిస్తోంది. ఈ నేపథ్యంలోనే హక్కులు, బాధ్యతల మధ్య సమతూకం ఉండాలని ఈయూ కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా వాన్ తెలిపారు.

**బ్రెగ్జిట్ ముగిసిన అధ్యాయం : జాన్సన్**

బ్రెగ్జిట్ పదం చరిత్రలో కలిసిపోతుందని జాన్సన్ తెలిపారు. ఇకపై ఆ పదాన్ని కూడా ప్రస్తావించబోనని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను ఏర్పరుచుకునేందుకు కృషి చేయనున్నట్టు తెలిపారు. బ్రెగ్జిట్ అనేది ముగిసిన అధ్యాయమని అన్నారు. జనవరి 31తో ఈయూ నుంచి బ్రిటన్ అధికారికంగా బయటకు వచ్చిన నేపథ్యంలో... ఈయూతో యూకే సంబంధాలపై ప్రభుత్వ వైఖరిని తెలియజేయడానికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు.

**అగ్రదేశాలే తొలి ప్రాధాన్యం..**

వాణిజ్య ఒప్పందాలు చేసుకునేందుకు అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, జపాన్ దేశాలు తమ తొలి ప్రాధాన్యాలుగా బోరిస్ వివరించారు. ఈ జాబితాలో భారత్ లేకపోయినప్పటికీ... ప్రపంచంలోని అన్ని ప్రధాన దేశాలతో ఏకకాలంలో చర్చలు జరపడానికి బ్రిటన్ అంతర్జాతీయ వాణిజ్య శాఖ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

# ఆ జట్టును చూస్తుంటే గర్వంగా ఉంది



**భా**రత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ఈ సీజన్‌లో జమ్మూ కశ్మీర్ జట్టుకు మార్గదర్శకుడిగా వ్యవహరిస్తున్నాడు. తాజా రంజీ ఎడిషన్‌లో జమ్మూకశ్మీర్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. తాజాగా ముగిసిన రంజీ లీగ్ దశలో నాకౌట్ మ్యాచ్‌లపై స్పష్టత వచ్చింది. మొత్తం ఎనిమిది జట్లు క్వార్టర్ ఫైనల్ దశకు అర్హత సాధించాయి. జమ్మూ కశ్మీర్, ఆంధ్ర, కర్ణాటక, గుజరాత్, గోవా, ఒడిషా, సౌరాష్ట్ర, బెంగాల్ జట్లు ఈ జాబితాలో ఉన్నాయి. అయితే ఈ సీజన్‌లో కశ్మీర్ నాకౌట్‌కు చేరుకోవడంపై భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ఆనందం వ్యక్తం చేశాడు. ఈ సీజన్‌లో ఆ జట్టుకు పఠాన్ మార్గదర్శకుడిగా వ్యవహరించాడు. నార్త్ డివిజన్ నుంచి జమ్మూ కశ్మీర్ మాత్రమే నాకౌట్‌కు అర్హత సాధించింది. దీనిపై ట్విట్టర్ వేదికగా పఠాన్ ఆనందం వ్యక్తం చేశాడు. తాజా ఘతన తనకెంతో గర్వకారణమని వ్యాఖ్యానించాడు. రంజీ చరిత్రలో ఇది మూడోసారి మాత్రమేనని, ఇంకా ముందుకెళ్లాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డాడు. క్వార్టర్స్‌లో పటిష్టమైన కర్ణాటకతో జమ్మూ తలపడనుంది. ఈ సీజన్‌లో జమ్మూ కశ్మీర్ తరపున అబ్దుల్ సమద్ పరుగుల వరద పారించాడు. 15 ఇన్నింగ్స్ ఆడిన అతను 42 సగటుతో 547 పరుగులు సాధించాడు. ఇందులో రెండు సెంచరీలు, మూడు అర్ధసెంచరీలు ఉన్నాయి. రంజీల్లో తమ ప్రదర్శనపై ఎంతో సంత ృప్తి వ్యక్తం చేసిన సమద్.. దీనికి ఇర్ఫాన్ ప్రొత్సాహమే కారణమని వ్యాఖ్యానించాడు. జమ్మూ ట్రైనింగ్ క్యాంపును కశ్మీర్ నుంచి బరోడాకు తరలించాడని, ఇందువల్లే తమకు మంచి మ్యాచ్ ప్రాక్టీస్ లభించిందని సమద్ పేర్కొన్నాడు. ఈనెల 20 నుంచి 24 మధ్య జరిగే క్వార్టర్ ఫైనల్లో సౌరాష్ట్రతో ఆంధ్ర, కర్ణాటకతో జమ్మూ కశ్మీర్, బెంగాల్‌తో ఒడిషా, గుజరాత్‌తో గోవా జట్లు తలపడనున్నాయి.

# ప్రియుడితో ఇంట్లోనే కూతురి రాసలీలలు




ప్రియుడితో కూతురి రాసలీలల బాగోతాన్ని చూసిన తల్లి తట్టుకోలేకపోయింది. పద్ధతిగా ఉండమంటూ చాచిపెట్టి కొట్టడంతో దారుణ హత్యకు గురైంది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. ప్రేమికుల రోజున ప్రియుడితో ఇంట్లోనే రాసలీలలు సాగిస్తున్న కూతురుని చూసి షాక్‌కు గురైన తల్లి ఆమెను చాచికొట్టింది. తల్లి కొట్టడాన్ని అవమానంగా భావించిన కూతురు ప్రతీకారేచ్ఛతో రగిలిపోయింది. ప్రియుడితో కలిసి మర్డర్ ప్లాన్ చేసింది. లేడీ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తల్లిని.. ప్రియుడి సహకారంతో దారుణంగా చంపేసింది. ఈ దారుణ ఘటన దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. ఘజియాబాద్‌కి చెందిన బ్రిజ్ విహార్ ప్రాంతానికి చెందిన ఓ లేడీ హెడ్ కానిస్టేబుల్ తన మైనర్ కూతురితో కలసి నివాసముంటోంది. ఆమె భర్త బిహార్‌లోని వైశాలిలో పని చేస్తున్నాడు. పదో తరగతి చదువుతున్న మైనర్ బాలిక పక్కింట్లో ఉండే జితేందర్ కుమార్ అనే యువకుడితో ప్రేమాయణం సాగిస్తోంది. ఫిబ్రవరి 14 ప్రేమికుల రోజున ఆమె తల్లి విధులకు వెళ్లిన తరువాత ప్రియుడిని ఇంటికి ఆహ్వానించింది. ప్రియుడితో ఇంట్లోనే కూతురు రాసలీలలు సాగిస్తున్న విషయం తెలుసుకున్న తల్లి హఠాత్తుగా ఇంటికి వచ్చింది. ఇద్దరినీ అలా చూసి.. కూతురిని చాచికొట్టింది. అతను అక్కడి నుంచి వెళ్లిపోవడంతో అతని ఇంటికి వెళ్లి విషయం చెప్పింది. మరోసారి మా అమ్మాయి జోలికొస్తే బాగుండదని.. మీ అబ్బాయికి చెప్పుకోవాలని హెచ్చరించి వచ్చేసింది. చెంపదెబ్బ కొట్టడాన్ని అవమానంగా భావించిన కూతురు ప్రతీకారం తీర్చుకోవాలని రగిలిపోయింది. ఏకంగా తల్లిని చంపేయాలని నిర్ణయించుకుంది. వెంటనే ప్రియుడు జితేందర్‌కి ఫోన్ చేసి ఇంటికి రావాలని చెప్పింది. అతను రాగానే తల్లి అతనిపై కూడా చేయిచేసుకుంది. ఆగ్రహంతో ఊగిపోయిన కూతురు వంటింట్లోకి వెళ్లి కారం తెచ్చి తల్లి కళ్లలో కొట్టింది. ప్రియుడి సహకారంతో తల్లి మెడకు తాడు బిగించి ఊపిరాడకుండా చేసి అతి కిరాతకంగా చంపేసింది. కళ్లో కారం కొట్టడంతో ఏమీ కనిపించకపోయినా తల్లి తీవ్రంగా ప్రతిఘటించింది. మెడకు బిగించిన తాడును తప్పించేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో పెనుగులాట జరిగింది. ప్రియుడి సహకారంతో కూతురు తల్లి మెడను గట్టిగా బిగించడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది. ఆమె మరణించిందని నిర్ధారించుకున్న తర్వాత కూతురు కొత్త డ్రామాకు తెరతీసింది. ఇంటి చుట్టుపక్కల వారిని పిలిచి తన తల్లి ఉన్నట్టుంది పడిపోయిందని.. ఏం జరిగిందో అర్థం కావట్లేదని నమ్మించే ప్రయత్నం చేసింది. స్థానికుల సాయంతో ఆస్పత్రికి తరలించగా ఆమె అప్పటికే మ ృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలియడంతో మ ృతురాలి భర్త బిహార్ నుంచి వచ్చాడు. కుమార్తె, ఆమె ప్రియుడు జితేందరే తన భార్యను చంపేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# బిఎస్ 6 వాగన్‌ఆర్ సిఎన్‌జిని విడుదల చేసిన మారుతి సుజుకి

మారుతి సుజుకి వాగన్ ఆర్ ఎస్-సిఎన్‌జి బిఎస్ 6 మోడల్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. కొత్త బిఎస్ 6-కంప్లైంట్ మారుతి వాగన్‌ఆర్ ఎస్-సిఎన్‌జి ప్రారంభ ధర రూ .5.25 లక్షలు (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ). బిఎస్-6 మారుతి సుజుకి వాగన్ ఆర్ ఎస్-సిఎన్‌జి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం!

బిఎస్ 6 వాగన్‌ఆర్ సిఎన్‌జిని విడుదల చేసిన మారుతి సుజుకి

కొత్త మారుతి వాగన్ ఆర్ బిఎస్ 6 సిఎన్‌జిని రెండు వేరియంట్లలో అందిస్తున్నారు. అవి ఒకటి ఎల్‌ఎక్స్‌ఐ మరియు రెండు ఎల్‌ఎక్స్‌ఐ (ఓ). టాప్-స్పెక్ మోడల్ ధర రూ. 5.32 లక్షలు (ఎక్స్‌షోరూమ్, ఢిల్లీ). ఇది 1.0-లీటర్ మూడు సిలిండర్ల పెట్రోల్ ఇంజన్ ని కలిగి ఉంటుంది.



బిఎస్ 6 వాగన్‌ఆర్ సిఎన్‌జిని విడుదల చేసిన మారుతి సుజుకి

సాధారణ పెట్రోల్-శక్తితో పనిచేసే ఇంజిన్‌తో పోలిస్తే ఇది కొద్దిగా తక్కువ శక్తి మరియు టార్క్ ఫిగర్స్ ని ఉత్పత్తి చేస్తుంది. మారుతి వాగన్‌ఆర్ 5500 ఆర్‌పిఎమ్ వద్ద 58 బిహెచ్‌పి, 3500 ఆర్‌పిఎమ్ వద్ద 78 ఎన్ఎమ్ టార్క్ ని అందిస్తుంది. ఇంజిన్ ప్రామాణికంగా ఐదు-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో జతచేయబడుతుంది.

బిఎస్ 6 వాగన్‌ఆర్ సిఎన్‌జిని విడుదల చేసిన మారుతి సుజుకి

బిఎస్ 6 మారుతి సుజుకి వాగన్‌ఆర్ సిఎన్‌జి లీటర్ కి దాదాపు 32.52 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. సిఎన్‌జి మోడల్ 60 లీటర్ల పెద్ద ఇంధన ట్యాంక్ సామర్థ్యంతో వస్తుంది. మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశాంక్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, మారుతి సుజుకి కస్టమర్లకు స్థిరమైన మొబిలిటీ ఎంపికలను అందించడానికి నిరంతరం ప్రయత్నిస్తోంది. మిషన్ గ్రీన్ మిలియన్ ప్రకటించడంతో హరిత చైతన్యాన్ని పెంచే దిశగా మా నిబద్ధతను బలపరిచామని అన్నారు. దేశంలో మూడవ తరం వాగన్ ఆర్ చాలా విజయవంతమైంది మరియు 24 లక్షలకు పైగా కస్టమర్లతో బ్రాండ్ వాగన్‌ఆర్ యొక్క ఐకానిక్ గా




మారింది అన్నారు. మారుతి వాగన్‌ఆర్ బ్రాండ్ లైనప్‌లో అత్యంత ప్రాచుర్యం పొందిన హ్యాచ్‌బ్యాక్ సమర్పణలలో ఒకటి. హ్యాచ్‌బ్యాక్ యొక్క టాల్ బాయ్ డిజైన్ పెద్ద క్యాబిన్‌ను అందిస్తుంది.


మూడవ తరం మారుతి వాగన్‌ఆర్ బ్రాండ్ యొక్క స్మార్ట్ ప్లే స్టూడియో ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌ను కూడా ప్రారంభించింది. ఇది ఫీచర్స్ మరియు పరికరాల హోస్ట్‌తో కూడా వస్తుంది, దీని ధర కోసం ఇది చాలా ఆకర్షణీయమైన ప్యాకేజీని కూడా అందిస్తుంది.

బిఎస్ 6 వాగన్‌ఆర్ సిఎన్‌జిని విడుదల చేసిన మారుతి సుజుకి

డ్రైవ్‌స్పార్క్ తెలుగు అభిప్రాయం!

ఇండియన్ మార్కెట్లోకి మారుతి వాగన్‌ఆర్ ఇప్పుడు బిఎస్ 6 కంప్లైంట్ ఎస్-

# చదువుకున్న వ్యక్తి కుటుంబానికి శక్తి : ఎమ్ఈఓ వెంకటరమణ




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
చదువుకున్న వ్యక్తి కుటుంబానికి శక్తి అని, అందుకే బడి ఈడు బాలబాలికలు అందరిని బడిలో చేర్పించడమే "నేను బడికి పోతా" కార్యక్రమం ముఖ్యోద్దేశమని శంఖవరం మండల విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకటరమణ తెలిపారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి అంబేద్కర్ నగర్లోని మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖ, ఐసిడిఎస్. సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే, అంగన్వాడీ బడి పిలుస్తోంది, నేను బడికి పోతా వంటి విద్యా సంబంధ ప్రభుత్వ కార్యక్రమాలను శనివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు హాజరు అయ్యిన అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల, పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బడి ఈడు గల ఐదేళ్ల వయసు కలిగిన పిల్లలు అందరినీ బడిలో చేర్చే కార్య క్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు అన్ని విషయాల్లో పరిపూర్ణ జ్ఞానం కలిగి నిష్ణాతులై ప్రయోజకులుగా ఉంటారని, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు అయితే నూరిపోసిన, బట్టీపట్టిన అంశాల్లో మాత్రమే తెలివి తేటలను సంపాదిస్తారని పేర్కొంటూ నాటుకోడి, ఫారం కోళ్ళకు మధ్య ఉన్న వ్యత్యాసంతో పోలిక వేస్తూ ఉదాహరణ సహితంగా సూరిశెట్టి వివరించారు. పిల్లలను బడిలోకి పంపడం వలన వనగూడే ప్రయోజనాలు అన్నింటినీ వివరించారు. "నేను బడికి పోతా" కార్యక్రమం ద్వారా గ్రామంలో బడి బయట ఉన్న బడి పిల్లలను గుర్తిస్తామని చెప్పారు. గుర్తించిన పిల్లలను తల్లి తండ్రుల సహాయంతో బడిలో చేర్పిస్తా మన్నారు. బడిలో చేరిన బడి ఈడు పిల్లలకు స్టూడెంట్ కిట్, ఇతర విద్యా ప్రోత్సహకాలను అందిస్తామని తెలిపారు. నూతనంగా బడిలో చేరిన పిల్లల సామర్థ్యాలన మదింపుచేసి, వయసుకు తగిన తరగతిలో చేర్చి ఆ తరగతి స్థాయి అందుకునేందుకు బ్రిడ్జి కోర్సునూ ఉపయోగిస్తామని తెలిపారు. బడి ఈడు పిల్లలు అందరినీ బడిలో చేర్చి బడి బయట పిల్లలు లేని గ్రామంగా ప్రకటించడమే "నేను బడికి పోతా" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మండలం విద్యాశాఖ అధికారి సూరిసెట్టి వెంకట రమణ వివరించారు. ఐసిడిఎస్ సిడిపిఓ. తేపర్తి దేవీరత్నపద్మావతి మాట్లాడుతూ... మూడేళ్ల వయసు నిండిన బాల బాలికలు అందరినీ ఆయా పిల్లల నివాసిత ప్రాంతాల్లోని సమీప అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని పిలుపును ఇచ్చారు. వీరికి విద్యాబుద్ధులు నేర్పించడం తోపాటు గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారాన్ని ఈ పిల్లలకు కూడా ఇస్తామన్నారు. వీరికి అంగన్వాడీ కేంద్రాల్లో ఐదేళ్ల పూర్వ ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం వీరిని ఉత్తీర్ణులను చేసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు సన్నద్ధం చేసి, వీరికి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించి, ఆపై తల్లిదండ్రుల సమ్మతితో తమ శాఖ సిబ్బందే స్వయంగా ఆయా ప్రభుత్వ పాఠశాలల్లోని ఒకటో తరగతి విద్యాభ్యాసం కోసం చేరుస్తారని చెప్పారు. అందరూ చదవాలి.. అందరూ ఎదగాలి... మన ఊరి బడి మన పాలిట గుడి... అని నినాదాలు చేసారు. అనంతరం కొంత మంది చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించి అదే పాఠశాలలో చేర్పించారు. ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ కత్తిపూడి సెక్టార్ సూపర్వైజర్ బి.వెంకటరజని, అంగన్వాడీ సిబ్బంది సత్య, భూలక్ష్మి, సూర్యకాంతం పాల్గొన్నారు.

విహెచ్పి ఆధ్వర్యంలో

# విష్ణు సహస్రనామాలు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఏలేశ్వరం పట్టణంలో గల శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయ ప్రాంగణం లో మండల విశ్వాహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో పారాయణం కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో వీ.హెచ్.పి. మహిళలు విష్ణు సహస్ర నామ అర్చనా, గోవిందనామా పారాయణ, భక్తి గీతాలు ఆలపించారు. తదనంతరం అన్నవరం నుండి వచ్చిన అన్న ప్రసాదంను భక్తులు య్యాన్మాడికి వితరణ గవించారు. ఈ కార్యక్రమంలో అలమండ ప్రసాద్,కె.కిరీటి బాబు,సి.మల్లీశ్వరి, ఏం.ఎస్. కుమారి, ఇందిర,పి. దేవి,జి. మహా లక్ష్మి, పి.లక్ష్మి కుమారి, స్వరాజ్య లక్ష్మి, టి. గుర్రయ్య, రమణ, ఎం.సత్యనారా యణ, రమా దేవి, మొదలగు వారు పాల్గొన్నారు.

ఎటపాక పోలీస్ స్టేషన్లో

# సిఎం, డిప్యూటీ సిఎం చిత్రపటాలు ఏర్పాటు

## చిత్రపటాలు అందజేసిన ఎటపాక తెలుగు తమ్ముళ్లు






**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యక్రమాల్లో సిఎం, డిప్యూటీ సిఎం ఇరువురు ఫొటోలను ఏర్పాటు చేయాల్సిందిగా సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఎటపాక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ - సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రప టాలను సీఐ రామారావుకు విస్సాపురం మాజీ ఎంపిటిసి నిడదవోలు సూర్యనారాయణ చౌదరి అందజేయగా, సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఎస్సై పార్థసారథికి మాజీ వైస్ ఎంపిపి రావి మాధవరావు, స్థానిక సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి పద్మావతికి టిడిపి సీనియర్ నాయకులు పాటి.చలపతిరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, డివిజన్ నాయకులు పాటి సంపత్, ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఆకుల కొండలరావు, ముప్పాల చిన్నవీర వెంకయ్య, సరిహద్దు వెంకన్న, వార్డు మెంబర్ అలవాల వెంకటరావు, మాణికుల వీరస్వామి, పాలడుగు నవీన్, ఏసుపాక వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలలకే రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మకం

## ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్



**భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకే రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మకమని ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్ అన్నారు. మే 6న 2022 నాడు వరంగల్ వేదికగా లక్షలాది మంది రైతులకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం. ఈ క్రమంలో రెండు లక్షల రైతు రుణమాఫీ ఒకే దాఫాలో చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ శుక్రవారం ప్రకటించడం హర్షనీయమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పనిసరిగా అది అమలు చేసి తీరుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

బోడసకుర్రు మంచినీటి ట్యాంకులు, చెరువులను

# పరిశీలించిన అధికారులు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ నందుగల సిపిడబ్ల్యూఎస్ రక్షిత మంచినీటి పథకం మంచినీటి చెరువును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు. ఈ స్కీంమ్ నుండి సుమారు 17 గ్రామాలకు త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుంది. సుమారు ఈ చెరువు 8 ఎకరాలు విస్తీర్ణం కలదు. 16 లక్షలు కే ఎల్ కెపాసిటీతో మండలంలో 36 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులకు మంచినీటి సరఫరా చేయడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణ మోహన్ , డీఎల్పిఓ బొజ్జి రాజు , ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ స్వామి, ఈవోపీఆర్డి చంటి , గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి దుర్గా శ్రీను మరియు సచివాలయ ఉద్యోగులు,ఫీల్డ్ అసిస్టెంట్, సిపిడబ్ల్యూఎస్ స్కీం సిబ్బంది పాల్గొన్నారు.

# స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలి



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రొప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్రెడ్డి అధ్యక్షతన శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆన్లైన్లో రిజిస్టర్ అయ్యే కొత్త స్కానింగ్ సెంటర్లు, రెన్యువల్ స్కానింగ్ సెంటర్లను తప్పనిసరిగా ప్రోగ్రాం ఆఫీసర్లు సందర్శించి తనిఖీ చేయాలని, చట్టాన్ని ఉల్లంఘించిన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 283 గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షా కేంద్రాలు వున్నాయని, వాటిలో నాలుగు రెన్యువల్ రిజిస్ట్రేషన్ కోసం, 12 మాడిఫికేషన్ కోసం, రెండు క్యాన్సిలేషన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారన్నారు. అలాగే క్రొత్తగా తొమ్మిది స్కానింగ్ సెంటర్లు రిజిస్ట్రేషన్ చేసుకొన్నారని, వాటిని కమిటీ సభ్యులు, ప్రోగ్రాం ఆఫీసర్లు తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పురుష, స్త్రీ నిష్పత్తి (1000:952) ఎక్కువుగా నమోదు అయిన తెనాలి డివిజన్లోని 25 స్కానింగ్ సెంటర్లపై డెకారు ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. కానీ సదరు ఆపరేషన్లో ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారణ కాలేదని డియంఅండ్హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్ర మంలో, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి, ఎల్.అరుణ పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం నేతలు పుట్టినరోజు వేడుకలు





**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామంలో ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య స్వగృహంలో తెలుగుదేశం నేతలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట మండలం ఇరుసుమండ గ్రామానికి చెందిన నేదునూరు వెంకటరమణ బాబు, అయినవిల్లి మండలానికి చెందిన రాష్ట్ర హెచ్ఆర్డి సభ్యులు, దళితరత్న నేదునూరి వీర్రాజు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేయించి, పూలదండలు వేసి, ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీలో అనేక పదాలు చేపట్టాలని బుల్లియ్య ఆకాంక్షించారు. అనంతరం పేదలకు వస్త్ర బహుకరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుల్లేటికుర్రు గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు, చిన్నం బాల విజయరావు , నామాడి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి

## తిరుమల హాస్పిటల్ అధినేత డా. గౌరిశేఖర్



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
రానున్న వ్యాధుల సీజన్ నేపథ్యంలో ప్రజలు డయేరి యాపై అప్రమత్తంగా ఉండా లని తిరుమల హాస్పిటల్ అధినేత డా. గౌరిశేఖర్ సూచించారు. ఏపీఎస్పీ ఎదురుగా ఉన్న తిరుమల హాస్పిటల్ లో డాక్టర్ గౌరి శేఖర్ మీడియాతో మాట్లాడుతూ ఈ వర్షా కాలంలో సీజనల్ వ్యాధిలలో డయేరియా ఒకటి అని ఇది అపరిశుభ్రం మైన ఆహారం తీసుకోవడం వలన గాని, కలుషిత మైన నీరు త్రాగడం వలన గాని, చుట్టూ పరిశుభ్రత లేకపోవడం వలన ఈ వ్యాది వచ్చే అవకాశం ఎక్కువ అన్నారు. అతి జ్వరం, నీళ్ల విరోచనం దీని లకణాలన్నారు. డయేరియా నివారణకు ఫ్లూయిడ్స్, ఉప్పు కలిపిన మజ్జిగ, బార్లీ, కాచిన నీరు త్రాగడం వ్యాయమం అవసరమన్నారు.

# అతిసార నియంత్రణకు అధికారుల చర్యలు







**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్**
డయేరియా కేసుల పర్యవేక్షణాధికారి, జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ శనివారం పట్టణం మరియు మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో డయేరియా కేసులు ప్రభలుతున్న నేపథ్యంలో తనిఖీ చేశారు. ఆహార తనిఖీలో భాగంగా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు జగ్గయ్యపేట పట్టణంలో రోడ్డు మార్జిన్లలో, తోపుడు బండ్లపై, మార్కెట్లలో హొటళ్ళు, జ్యూస్ పాయింట్లు, పానీపూరి, చికెన్, మటన్, చేపల మార్కెట్లలో అమ్మకాలను సీజనల్ వ్యాధులు అదుపులోనికి వచ్చే వరకు పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. డ్రైనేజిలకు దగ్గరలో ఉన్న అర్ఓ ప్లాంట్లను నిర్వహించేవారు వాటర్ క్యాన్లను బ్లీచింగ్తో ఎప్పటికప్పుడు శు భ్రపరచి సరఫరా చేయాలని లేనిపక్షంలో సంబంధిత వాటర్ ప్లాంట్ను నిలిపివేస్తామన్నారు. ఈ తనిఖిలలో భాగంగా పురపాలక సంఘ కార్యాలయ టౌన్ ప్లానింగ్ అధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్ వార్లను తనిఖీ అధికారులుగా నియమించారు. పీహెచ్ విభాగం సుపరింటెండింగ్ అధికారి, గుంటూరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిహెచ్ విభాగం విజయవాడ వారు పట్టణంలో గల వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసి శుభ్రపరిచే నిమిత్తం చర్యలు తీసుకున్నారు. మురుగు కాలువలకు దగ్గరగా ఉన్న పైపులైన్లను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుపై వార్డు ఏమినిటీ కార్యదర్శులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి యధావిధిగా తాగునీటి సరఫరా చేయలని ఆదేశించారు. తాగునీటి ద్వారా ఎక్కువగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు వారం రోజుల పాటు కాచి చల్లార్చిన తాగునీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో మాధవి మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

**పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం :**
మండలంలోని షేర్ మహమ్మద్ పేట, రామచంద్రుని పేట, చిల్లకల్లు, జయంతిపురం, అనుమంచిపల్లి గ్రామాల్లో వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న పలువురు రోగులు జగ్గయ్యపేట పట్టణంలోని గాంధీ, వెంకట సన్నీ, ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ముగ్గురు విజయవాడ ప్రభుత్వాస్పత్రిలోనూ, మరికొంత మంది వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ చికిత్స పొందుతున్నారు. షేర్ మహ్మద్పేటలో అతిసారకు కారణాలను ఇంకా అధికారులు నిర్దిష్టంగా చెప్పలేకపోతున్నారు. కలుషితనీరా, కలుషిత ఆహారమా అని తేల్చలేకపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు బోర్లు, బావుల్లో కలవడంతో నీరు కలుషితమై వాంతులు, విరోచనాలకు గురైనట్లు ప్రాథమికంగా అధికారులు చెబుతున్నారు. మరోవైపు నీటిలో బ్యాక్టీరియా చేరడం వల్ల కూడా అతిసార వ్యాపించినట్లు చెబుతున్నారు. గ్రామ సమీపంలోని ఊర భావి నుండి గ్రామానికి ప్రధానంగా నీటిని సరఫరా చేస్తున్నారు. దాని నుండి వచ్చే పైపులైన్ వాల్వ్ భూమికి సమాంతరంగా ఉండటంతో మురుగునీరు చేరి కలుషితమై ఉంటుందని చెబుతున్నారు. పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంషేర్ మహ్మద్పేట గ్రామానికి గత పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేకాధికారి పాలనలో ఉండిపోయింది. గ్రామానికి సరిగా నిధులు రాకపోవడంతో డ్రైనేజీలను ఆరు నెలకొకసారి శుభ్రం చేస్తున్నారు. దీంతో మురుగుకాల్వల్లో చెత్త పేరుకుపోయింది. గ్రామంతోపాటు మోడల్ కాలనీల్లోని డ్రైన్లను తీయకపోవడంతో రోడ్లపైకి డ్రైనేజీ నీరు చేరుతోంది. ఏదిఏమైనా అతిసారకు కారణాలపై స్పష్టత వచ్చేందుకు అధికారులు షేర్ మహమ్మద్ పేట గ్రామానికి సరఫరా అవుతున్న నీటి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపారు.

**బాధితులను పరామర్శించిన సిపిఎం నేతలు**
జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలోపాటు పట్టణంలోని వెంకటస్వామి గాంధీ ఆస్పత్రిలో అతిసార బాధితులను సిపిఎం మండల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గ్రామాల్లో అతిసార నివారణపై అవగాహన కల్పించాలని కోరారు. నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అతిసార ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ మీరా సాహెబ్, రావెళ్ల శేషు, వివి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ఆస్పత్రుల్లో అతిసార బాధితులకు చికిత్స అతిసార వ్యాప్తితో శనివారం మరో 14 మంది ఆస్పత్రి పాలయ్యారు. జగ్గయ్యపేట పట్టణంలోని పలు ఆస్పత్రుల్లో వీరంతా చికిత్స పొందుతున్నారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో జగ్గయ్యపేట పట్టణానికి చెందిన షేక్ అయేషా, కె.గౌతమ్, సిహెచ్.శేషమ్మ, డి.లక్ష్మీప్రసన్న, చిల్లకల్లు గ్రామానికి చెందిన ఎం సావిత్రి, ఎం.మహేంద్ర, ఎం.లోకేష్, డి.హాసిని, షేర్ మమ్మద్ పేటకు చెందిన వై.పిచ్చమ్మ, వత్సవాయికి చెందిన డి.గోపాలకష్ణ, టి.నరసింహారావు, టి.నాగేశ్వరరావు, టి.ప్రభావతి, జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామానికి చెందిన ఎం.విజయలక్ష్మి చికిత్స పొందుతున్నారు. పలువురు పట్టణంలోని వెంకట సన్ని, గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వెంకటసన్ని ఆస్పత్రిలో అనుమంచిపల్లి గ్రామానికి చెందిన పొన్నెబోయిన నాగేంద్రమ్మ, జడ రేణుక, జగ్గయ్యపేటకు చెందిన షేక్ హుస్సేనీ, గాంధీ ఆస్పత్రిలో జగ్గయ్యపేటకు చెందిన డి.ఉమా, షేక్ వెంకటమ్మ చికిత్స పొందుతున్నారు. షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని సబ్ సెంటర్, మండల పరిషత్ పాఠశాలల్లో రెండు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

పంచాయితీ ఆఫీసులో

# సి.ఎమ్., డిప్యూటీ సి. ఎమ్ ఫోటోలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :**
డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ ఈదరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు ఏర్పాటు..ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చింతపల్లి చిన్నా, కొప్పుల నాగ మానస, సుందరనీడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆండ్రియా సూపర్ హాట్ థై షో!



ఆండ్రియా జర్మేనియా టెంప్టింగ్ సెగలు గురించి చెప్పాల్సిన పనిలేదు. హాట్ ఫోటోలతో కాకలు రేపి కవ్విస్తుంది. ఈ మల్టీ ట్యాలెంటెడ్ గాళ్ల్ చెన్నై సోయగాలందరికంటా యమా స్పీడ్. తనకంటూ ప్రత్యేకమైన ఐడెంటీటినే క్రియేట్ చేసుకుంది. తన మార్క్ ఎలివేషన్స్ తో మతులు చెడగొడుతుంది. బికినీ అయినా టూపీసులైనా..బీచ్ అయినా...పూల్ సైడ్ అయినా మంటలు పుట్టించాల్సిందే. తాజాగా అమ్మడు నిప్పులు కుంపటిలో సూపర్ హాట్ థై షో ట్రీట్ షురూ చేసింది. ఇదిగో ఇక్కడిలా ఓవైపు తీవ్రమైన ఎండ దంచి కొడుతుంది. కింద బండరాయి మీద కూర్చుని నవ్వుతూ ఫోజులిచ్చింది. అమ్మడు జీన్స్ దుస్తుల్లో మరింత అందంగా కనిపిస్తుంది. వేడిమిని తట్టుకునేలా కళ్లకు సన్ గ్లాసెస్ ధరించింది. వెనుక వైపుగా చూసి నవ్వుతూ కెమెరాకి ఫోజులిచ్చింది. ఇదంతా ఒక వైపు..మరోవైపు తనలో సిసలైన వేడిని సైతం అంతే అందంగా ప్రొజెక్ట్ చేసింది. హిప్ నుంచి కాలి పాదం వరకూ స్కిన్ షోని ఓ రేంజ్ లో హైలైట్ చేసింది. అందులోనూ మండే వేడికి ఆ థైస్ కి సురుక్కుమన్నాదా? లేదా? అన్నది తెలియదు గానీ...ఆండ్రియా లోని థై బ్యూటీకి కుర్రాళ్ల గుండె మాత్రం జివ్వుమంది. అమ్మడు వెకేషన్ లో భాగంగా ఇలా జంగిల్ అద్వాల్ని ఆస్వాదిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఆండ్రియా థై షో ట్రీట్ నెట్టింట చర్చకు దారి తీసింది. ఎవరి స్టైల్లో వారు కామెంట్లు గుప్పిస్తున్నారు. ఒక కోలీవుడ్ లో ఆండ్రియా జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎంత మంది భామలొచ్చినా పోటీతో సంబంధం లేకుండా కొత్త అవకాశాలు ఉండనే ఉంటున్నాయి. ఆ రకంగా అమ్మడు ఓ బ్రాండ్ గా ముద్ర వేసుకుంది. తన కోసమంటూ కొన్ని పాత్రల్ని దర్శకులే క్రియేట్ చేసేలా ఐడెంటిటీ వేసేసింది. ఈ మధ్య మళ్లీ లైవ్ పెర్ఫార్మెన్స్ లు కూడా మొదలు పెట్టింది. వాటి ద్వారానూ బాగానే సంపాదిస్తుంది.

సినీ వాయిస్ CINEMA

## మెగా మేనల్లుడు ఆన్ స్ట్రైక్..!



మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన వారిలో అతని తక్కువ టైంలోనే ఫ్యాన్స్ ని మెప్పించిన యాక్టర్ మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్. మొదటి సినిమా సెట్స్ మీదకు వెళ్లింది రేయ్ అయినా రిలీజైంది మాత్రం పిల్లా నువ్వు లేని జీవితం. ఆ సినిమాలోని సాయి తేజ్ ఎనర్జీ చూసే మెగా ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఇక ఫ్యాన్స్ సపోర్ట్ తో వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. మాస్ క్లాస్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ఆడియన్స్ ని అలరించేలా సాయి తేజ్ కథలు ఉంటాయి. ఐతే కెరీర్ మంచి జోరు మీద ఉన్న టైం లో యాక్సిడెంట్ వల్ల కాస్త వెనకపడ్డాడు. %కొద్దిపాటి గ్యాప్ తర్వాత విరూపాక్ష, బ్రో సినిమాలు చేసిన సాయి తేజ్ తన నెక్స్ట్ సినిమా కోసం మళ్లీ టైం తీసుకుంటున్నాడని అన్నారు. సంపత్ నందితో గాంజా శంకర్ సినిమా మొదలు పెట్టిన తేజ్ బడ్జెట్ ఇష్యూస్ వల్ల ఆ సినిమాను ఆపేయాల్సి వచ్చింది. ఇక లేటెస్ట్ గా రోహిత్ అనే కొత్త దర్శకుడితో ఈసారి భారీ ప్లాన్ తోనే వస్తున్నాడు సాయి తేజ్. హనుమాన్ నిర్మాత నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా పీరియాడికల్ స్టోరీగా వస్తుందని తెలుస్తుంది. తేజ్ కెరీర్ లో హయ్యెస్ట్ బడ్జెట్ తో ఈ సినిమా వస్తుందని టాక్. అంతేకాదు సినిమా కోసం సాయి ధరం తేజ్ లుక్ కూడా చాలా కొత్తగా ఉండబోతుందని అర్థమవుతుంది.

## రానా మూవీతో కేజీఎఫ్ లింక్..!



టాలీవుడ్ యంగ్ హీరో రానా ఆచి తూచి సినిమాలు చేస్తున్నాడు. ఈ మధ్య కాలంలో ఆయన నుంచి వచ్చిన సినిమాలు చాలా తక్కువ అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొన్ని నెలల క్రితం తేజ దర్శకత్వంలో ఒక సినిమాను ప్రకటించిన రానా ఈ మధ్య కాలంలో దాని ఊసే ఎత్తడం లేదు. తేజ సినిమా విషయం పక్కన పెట్టిన రానా కొత్త దర్శకుడు కిషోర్ తో కలిసి ఒక సినిమాను చేసేందుకు రెడీ అవుతున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. బాహుబలి సినిమాను నిర్మించిన ఆర్కా మీడియా వర్క్స్ సంస్థ నిర్మించబోతున్న ఈ సినిమాలో హీరోయిన్ గా కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టిని నటింపజేస్తున్నారు. కేజీఎఫ్ సినిమాతో పాన్ ఇండియా స్థాయి గుర్తింపు దక్కించుకున్న శ్రీనిధి శెట్టి కి లక్ కలిసి రాలేదు. కేజీఎఫ్ హిట్ ను ఆమె సద్వినియోగం చేసుకోవడంలో విఫలం అయ్యింది. ఆమె వేసిన తప్పటడుగులు ఆమె కెరీర్ లో మంచి సమయం మిస్ అయ్యేలా చేసిందని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి కూడా కేజీఎఫ్ హీరోయిన్ అంటూ శ్రీనిధి శెట్టికి పాన్ ఇండియా ఇమేజ్ ఉంది. కనుక ఆమె కాస్త శ్రద్ధ పెట్టి సినిమాలను ఎంపిక చేసుకుంటే ఖచ్చితంగా సౌత్ లోనే కాకుండా అన్ని చోట్ల కూడా మంచి పేరు సొంతం చేసుకోవడంతో పాటు స్టార్ డమ్ దక్కే అవకాశాలు ఉన్నాయి.



## మరింత ఘాటుగా ఉర్ఫీ పాప..

తన ఫ్యాషన్ కు సంబంధించిన విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగుతుందీ అందాల తార. బాలీవుడ్ అందాల తార మరియు బిగ్ బాస్ ఫేమ్ ఉర్ఫీ జావెద్, తన వినూత్న ఫ్యాషన్ ఎంపికలతో సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. తన ప్రత్యేకమైన డ్రెస్సింగ్ స్టైల్ తో పాటు, బోల్డ్ నెస్ తో ఫోటోలు మరియు వీడియోలను షేర్ చేస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తుంది. తన ఫ్యాషన్ కు సంబంధించిన విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగుతుందీ అందాల తార. ఉర్ఫీ తన ప్రత్యేకమైన డ్రెస్సింగ్ స్టైల్ తో ఫ్యాషన్ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఆమె ఎంచుకునే డ్రెస్సులు ప్రతి సారి కొత్తగా, ట్రెండీగా ఉంటాయి. ప్రతి సినిమా ఈవెంట్, టీవీ షో, అవార్డు ఫంక్షన్ లో ప్రత్యేకమైన డ్రెస్సులు వేసుకొని స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తుంది. కెమెరాల ఫోకస్ అంతా ఆమె డ్రెస్సింగ్ పైనే ఉంటుంది. ఆమె ఫ్యాషన్ సెన్స్ కి ఓ వర్గం ఫ్యాన్స్ పాజిటివ్ గా రియాక్ట్ అయితే మరికొందరు దారుణంగా ట్రోల్ చేస్తుంటారు. ఆ మధ్యలో ఒక ఈవెంట్ కు ఉర్ఫీ, బటర్ ఫ్లై డ్రెస్ వేసుకుని హాజరైంది. ఈ మ్యాజికల్ డ్రెస్ నెట్టింట వైరల్ అవ్వగా, స్టార్ హీరోయిన్ సమంత కూడా ఉర్ఫీని బ్యూటిఫుల్ అంటూ ఇన్ స్టా స్టోరీలో ప్రశంసించింది. తాజాగా ఉర్ఫీ మరోసారి తన మార్క్ డ్రెస్సింగ్ స్టైల్ తో ఆకట్టుకుంది. రెండు హిందీ అక్షరాల మాదిరిగా ఉన్న వాటితో ఎద అందాలను దాచేసింది. ఇక పింక్ కలర్ హెయిర్ స్టైల్ కూడా డిఫరెంట్ గా ఉంది. ఇక అమ్మడు తన అందాలను మరింత హైలైట్ చేస్తూ ఫోటోలు షేర్ చేసింది. %సూశ్రీంశీ =ఝుం% – 'కల్కి' చూడాలంటే థియేటర్‌కి వెళ్లాల్సిందే...! ఇక ఆ ఫొటోలకు పింక్ వెనమ్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. అలాగే అమ్మడు అప్పుడప్పుడు కొన్ని వీడియోలను కూడా షేర్ చేసింది. తన అందాలను ఒలకబోస్తూ, ఒక్కసారిగా నెట్టింట వైరల్ అయింది. నెటిజన్లు ఈ ఫోటోలకు ఓ రేంజ్ లో లైకులు, కామెంట్లు కురిపిస్తున్నారు. ఉర్ఫీ స్కిన్ షో వేరే లెవల్ లో ఉందని, ఫ్యాషన్ కు బ్రాండ్ అంబాసిడర్ అంటూ కొనియాడుతున్నారు.

# సెమీస్‌కు రోహిత్ సేన



ఐసిసి టి20 ప్రపంచకప్ సెమీఫైనల్లోకి టీమిండియా దూసుకెళ్లింది. గ్రూప్–1లో భాగంగా బంగ్లాదేశ్‌తో శనివారం జరిగిన సూపర్8 మ్యాచ్‌లో టీమిండియా 50 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 196పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 8వికెట్లు కోల్పోయి 146పరుగులే చేసి ఓటమిపాలైంది. దీంతో సూపర్8లో టీమిండియా రెండో విజయాన్ని నమోదు చేసుకొని మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సెమీఫైనల్లోకి ప్రవేశించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభం దక్కింది. ఓపెనర్లు రోహిత్, కోహ్లి కలిసి తొలి వికెట్‌కు 3.4ఓవర్లలో 39పరుగులు జతచేశారు. ఆ తర్వాత రిషబ్ పంత్‌తో కలిసి కోహ్లి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ముస్తాఫిజర్ వేసిన ఆరో ఓవర్లో కోహ్లీ కళ్లు చెదిరే సిక్సర్ బాదగా.. పవర్ ప్లేలో భారత్ వికెట్ నష్టానికి 53 పరుగులు చేసింది. వీరిద్దరూ కలిసి 2వ వికెట్‌కు మరో 32పరుగులు జతచేశారు. ధాటిగా ఆడే క్రమంలో పంత్(36), కోహ్లి(37) ఔటయ్యారు. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్(6) నిరాశపరిచినా.. దూబే(34), హార్దిక్ పాండ్యా(50) ధాటిగా ఆడి టీమిండియాకు భారీస్కోర్‌ను చేకూర్చారు. ఆల్‌రౌండర్ పాండ్యా కేవలం 27బంతుల్లో 4ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో తంజిమ్, రిషాద్‌లకు రెండేసి, షకీబ్‌కు ఒక వికెట్ దక్కాయి..

## ప్రిక్వార్టర్ ఫైనల్‌కు స్పెయిన్



యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ ఇటలీ ఓటమి చెందింది. ఇటలీ 0–1 గోల్ తేడాతో ఓడిపోయింది. వరుసగా రెండో విజయంతో స్పెయిన్ జట్టు ప్రిక్వార్టర్ ఫైనల్ దశకు అర్హత సాధించింది. శుక్రవారం జరిగిన గ్రూప్ 'బి' లీగ్ మ్యాచ్‌లో ఇటలీ–స్పెయిన్ జట్లు తలపడ్డాయి. ఆట 55వ నిమిషంలో స్పెయిన్ ఫార్వర్డ్ అల్వారో మొరాటో హెడర్ షాట్‌ను ఇటలీ గోల్ కీపర్ గియాన్లుగి డొనారుమా అడ్డుకున్నాడు. ఈ క్రమంలో ఇటలీ డిఫెండర్ రికార్డో కాలా ఫియోరి కాలికి బంతి తగిలి గోల్‌పోస్ట్‌లోకి వెళ్లింది. దీంతో స్పెయిన్ 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ ఆధిక్యాన్ని చివరి దాకా కాపాడుకోవడంతో స్పెయిన్ జట్టు గెలుపొందింది. ఇతర మ్యాచ్‌ల్లో ఆస్ట్రియా 3–1తో పోలాండ్ జట్టుపై, ఉక్రెయిన్ 2–1తో స్లొవేకియాపై గెలిచాయి.

క్రీడా వాయిస్

# వెస్టిండీస్ ఘన విజయం

### అమెరికాపై 9వికెట్ల తేడాతో గెలుపు.. సెమీస్ ఆశలు సజీవం



టి20 ప్రపంచకప్‌లో ఆతిథ్య వెస్టిండీస్ జట్టు అమెరికాను చిత్తుచేసి సెమీస్ ఆశలు సజీవం చేసుకుంది. గ్రూప్2లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్‌లో.. వెస్టిండీస్ 9వికెట్ల తేడాతో అమెరికాపై విజయాన్ని నమోదు చేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన అమెరికా 19.5ఓవర్లలో 128 పరుగులకే ఆలౌటైంది. అమెరికా బ్యాటర్లలో గౌస్ అత్యధికంగా 29 రన్స్ చేశాడు. ఆ లక్ష్యాన్ని వెస్టిండీస్ ఒక వికెట్ చేజార్చుకొని 10.5ఓవర్లలోనే ఛేదిచింది. ఓపెనర్ షారు హోప్(82నాటౌట్‌బీ 39బంతుల్లో 2ఫోర్లు, 8సిక్సర్లు) పవర్ హిట్టింగ్‌కి తోడు మరో ఓపెనర్ ఛార్లెస్(15) బ్యాటింగ్‌లో రాణించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 6.5ఓవర్లలో 67పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత ఛార్లెస్ ఔటైనా.. పూరన్(27నాటౌట్‌బీ 12బంతుల్లో ఫోర్, 3సిక్సర్లు) మ్యాచ్‌ను ముగించారు. అమెరికాపై ఘన విజయం సాధించిన వెస్టిండీస్ సెమీస్‌లో చోటు దక్కించుకునే అవకాశాన్ని పదిలం చేసుకుంది. చాలా వేగంగా స్కోర్ చేయడం వల్ల విండీస్ నెట్ రన్ రేట్ సౌతాఫ్రికా కన్నా మెరుగ్గా ఉన్నది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును రోస్టన్ ఛేజ్ దక్కించుకున్నాడు. ఛేజ్ నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసి 19 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసాడు. విండీస్ బౌలర్లలో రస్సెల్‌కు మూడు, జోసెఫ్ రెండు వికెట్లు పడగొట్టారు.

స్కోర్‌బోర్డు : అమెరికా ఇన్నింగ్స్: టేలర్ (సి)ఛేస్ (బి)రస్సెల్ 2, గౌస్ (సి)హోప్ (బి)జోసెఫ్ 29, కుమార్ (ఎల్‌బి)మోటీ 20, జోన్స్ (బి)ఛేస్ 11, ఆండర్సన్ (ఎల్‌బి)ఛేస్ 7, మిలింద్ కుమార్ (రనౌట్)మోంటీ/రస్సెల్ 19, హర్మీత్ సింగ్ (సి)ఛార్లెస్ (బి)ఛేస్ 0, షాల్క్విక్ (సి)ఛార్లెస్ (బి)రస్సెల్ 18, కింగే (సి)పూరన్ (బి)జోసెఫ్ 1, అలీ ఖాన్ (నాటౌట్) 14, నేత్రావాల్కర్ (సి)రువాన్ పావెల్ (బి)రస్సెల్ 0, అదనం 7. (19.5ఓవర్లలో ఆలౌట్) 128పరుగులు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com